# రష్యాను వణికించిన భారీ భూకంపం

- రిక్టర్ స్కేలుపై 7.8గా నమోదైన తీవ్రత
- సునామీ హెచ్చరిక జారీ చేసిన అధికారులు
- భూమికి 10 కిలోమీటర్ల లోతులోనే భూకంప కేంద్రం
- ఎలాంటి నష్టం జరగలేదని గవర్నర్ వెల్లడి

న్యూఢిల్లీ,సెప్టెంబర్18(సాక్ష్యం): రష్యా తూర్పు తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పాన్ని శుక్రవారం తెల్లవారుజామున భారీ భూకంపం వణికించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.8గా నమోదవడంతో అధికారులు వెంటనే తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఈ భూకంప కేంద్రం కమ్చట్కా రాజధాని పెట్రోపావ్లోవ్స్క్-కమ్చట్స్కీ నగరానికి తూర్పున 128 కిలోమీటర్ల దూరంలో, సముద్ర గర్భంలో కేవలం 10 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే

మిగతా 2 లో..

సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

Telangana

సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 16 | సంచిక: 263

పేజీలు: 08 | వెల: రూ.2:00

హైదరాబాద్ | శుక్రవారం 19 సెప్టెంబర్ 2025

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## ఈపీఎఫ్ఓలో కీలక సంస్కరణలు..

- మరింత వేగంగా పీఎఫ్ క్లెయిమ్‌ల పరిష్కారం!
- ఇక ఒకే లాగిన్‌తో పాస్‌బుక్ వివరాల సులభ తనిఖీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్18(సాక్ష్యం): దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉద్యోగుల భవిష్య నిధి (పీఎఫ్) ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. ఇకపై పీఎఫ్ పాస్‌బుక్ వివరాలను మరింత సులభంగా తెలుసుకునేందుకు అవకాశం కల్పించింది.

2 లో

## ప్రోటోకాల్ విస్మరించిన సిరిసిల్ల కలెక్టర్

- ఆదిశ్రీనివాస్ ఫిర్యాదుతో వివరణ కోరిన ప్రభుత్వం

హైదరాబాద్,సెప్టెంబర్18(సాక్ష్యం): రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయింది. బుధవారం ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రోటోకాల్ పాటించకపోవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. జెండా ఆవిష్కరణ సమయానికి హాజరు కాకపోవడంతోపాటు– కార్యక్రమానికి

2 లో

## హైదరాబాద్ బ్రాండ్‌ను కాపాడుకోవాలి

### దిశ సమావేశంలో కేద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్18(సాక్ష్యం): నగరంలో నిధుల కొరత ఉన్నప్పటికీ.. లభ్యమవుతున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు.

2 లో

## అమెరికాలో తెలంగాణ వాసి మృతి

హైదరాబాద్,సెప్టెంబర్18(సాక్ష్యం): అమెరికాలో మహబూబ్‌నగర్‌కు చెందిన వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన అమీరుద్దీన్ 2016లో అమెరికా వెళ్ళాడు. యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడాలో ఎంఎస్ పూర్తి చేసి, అక్కడే ఒక కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆరు నెలల క్రితం ఉద్యోగ ఒప్పందం ముగిసింది. గడువు పొడిగించకపోవడంతో స్నేహితులతో కలిసి ఒక గదిలో ఉంటున్నాడు. ఈ క్రమంలో ఇద్దరు స్నేహితుల మధ్య గొడవ

2 లో



# యూకే స్కాలర్‌షిప్స్‌కు పచ్చజెండా!

- ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు శిక్షణ
- సీఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ
- రాష్ట్ర విద్యార్థులకు సహకారం ఇస్తామని హామీ
- మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో తోడ్పడండి
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరిన సీఎం
- సానుకూలంగా స్పందించిన బ్రిటీష్ హైకమిషనర్


హైదరాబాద్,సెప్టెంబర్18(సాక్ష్యం): తెలంగాణ విద్యార్థులకు ఉన్నత విద్యను మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది. యూకే ప్రభుత్వం అందించే 'చెవెనింగ్ స్కాలర్‌షిప్స్'ను రాష్ట్రంలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు అందజేయడానికి బ్రిటన్ అంగీకారించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశంలో భారత బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ ఈ హామీ ఇచ్చారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. కో–ఫండింగ్ ప్రాతిపదికన ఈ స్కాలర్‌షిప్స్‌లను అందించడానికి ఆమె సుముఖత వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో విద్య, అభివృద్ధి, పెట్టుబడులకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ప్రభుత్వం తీసుకురానున్న నూతన విద్యా విధానం ముసాయిదాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రిటీష్ హైకమిషనర్‌కు వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్ల నైపుణ్యాలను

మిగతా 2 లో..

భారత్‌లోని జెన్ జెడ్‌పై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత రాజ్యాంగాన్ని కాపాడటంలో, ప్రజాస్వామ్యాన్ని రక్షించటంలో వారే కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. అలాగే ఓటు చోరీని యువత అడ్డుకుంటారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో వారికి తోడుగా తాను ఎల్లప్పుడూ ఉంటానని హామీ ఇచ్చారు. ' దేశ యువత, విద్యార్థులు, జెన్ జెడ్ రాజ్యాంగాన్ని కాపాడతారు. ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తారు. ఓట్ల దొంగతనాన్ని ఆపుతారు. నేను ఎల్లప్పుడూ వారితో ఉంటాను జై హింద్' అని రాహుల్ గాంధీ తన ఫొటోను షేర్ చేస్తూ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

- ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు
- ఒక రాష్ట్రం తరువాత మరో రాష్ట్రం
- కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ




న్యూఢిల్లీ,సెప్టెంబర్18(సాక్ష్యం): కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు– వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు. మీడియా ముందు వీడియో ప్రజెంటేషన్ ఇస్తూ... ఓట్ల చోరీపై 100 శాతం ఆధారాలతో రుజువులు బయటపెడుతున్నట్లు– ప్రకటించారు. దేశ వ్యాప్తంగా లక్షలాది ఓట్లు– తొలగించాలని కొంత మంది కంకణం కట్టుకున్నారని.. దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు.

మిగతా 2 లో..



తెలంగాణకు మరోసారి వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరో మూడు గంటల్లో హైదరాబాద్‌తో పాటు నిజామాబాద్, సిద్దిపేట, భువనగిరి, ఆదిలాబాద్, కొత్తగూడెం, జగిత్యాలలో భారీ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. జనగాం, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, మేడ్చల్, నాగర్‌కర్నూల్, నల్లగొండ, నిర్మల్‌లో కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతాయని సూచించింది. ముఖ్యంగా హైదరాబాద్‌లో కుంభవృష్టి కురుస్తోంది. రాత్రి 9 గంటల వరకు వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లపైకి చేరింది. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# హైదరాబాద్‌లో కుంభవృష్టి..

- మరోమారు నగరంలో భారీ వర్షం
- లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వరదనీరు
- వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు
- నీటమునిగిన పలు కాలనీలు
- పలుచోట్ల ఇళ్లలోకి చేరిన వరదనీరు
- రాగల మూడురోజులు భారీ వర్షాలు
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్,సెప్టెంబర్18(సాక్ష్యం): నగరంలో మరోసారి భారీ వర్షం అతలాకుతలం చేసింది. బుధవారం రాత్రికురిసిన వర్షం నుంచి తేరుకోక ముందే గురువారం సాయంత్రం ఉన్నట్టుండి ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యార్థులు, ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఐటీ–కారిడార్‌తో పాటు– పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరికొన్ని గంటలపాటు– వర్షం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. లోతట్టు– ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చేందుకు అవకాశముండడంతో

మిగతా 2 లో..

## ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు

- కలెక్టర్‌తో మాట్లాడిన కేటీఆర్
- రైతులకు అన్యాయం చేస్తే మరో లగచర్లే
- అభాగ్యుల కన్నీళ్లు తుడవలేని ప్రభుత్వం
- ఇటీవలి ప్రమాదాలపై కేటీఆర్ ఆగ్రహం

వికారాబాద్,సెప్టెంబర్18(సాక్ష్యం): రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్రంగా స్పందించారు. రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు మారుస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. అలైన్‌మెంట్‌ను మార్చి రోడ్డు నిర్మాణం చేపడితే మరో లగచర్ల ఘటన రిపీట్ అవుతుందని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కేటీఆర్ హెచ్చరించారు . గతంలో ఆమోదించిన రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం అలైన్‌మెంట్‌ని మార్చి సర్వే నెంబర్లను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది.అయితే, గతంలో నిర్మించ తలపెట్టిన మార్గంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఉండటంతో అలైన్‌మెంట్‌ను మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అలైన్‌మెంట్ మార్పుతో రైతులు భారీగా భూములు కోల్పోతున్నారు. ఈ విషయంపై వారం రోజులుగా వివిధ పద్ధతుల్లో నిరసన వ్యక్తం చేశారు

మిగతా 3 లో..

## దసరా ప్రయాణికులకు శుభవార్త

7,754 స్పెషల్ బస్సులను నడపనున్న ఆర్టీసీ

బతుకమ్మ, దసరా పండగల కోసం 7754 ప్రత్యేక బస్సుల ఏర్పాటు

హైదరాబాద్,సెప్టెంబర్18(సాక్ష్యం): దసరా, బతుకమ్మ పండుగల సీజన్ సమీపిస్తుండటంతో, సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు సర్వీసులను నడపాలని నిర్ణయించింది. ప్రజల ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా మార్చడమే లక్ష్యంగా ఆర్టీసీ ఈ చర్యలు చేపట్టింది. ఈ పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని సులభతరం చేయడానికి, టీ–జీఎస్‌ఆర్టీసీ సెప్టెంబర్ 20 నుంచి

మిగతా 3 లో..

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- 21వేయి స్తంభాల ఆలయంలో తొలి బతుకమ్మ
- గిన్నిస్‌బుక్‌లో చోటుదక్కేలా సంబరాలు
- మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి



హైదరాబాద్,సెప్టెంబర్18(సాక్ష్యం): బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి అని, ప్రకృతిని గౌరవించడం, ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగలో పెద్దఎత్తున పాల్గొని ప్రపంచానికి చాటి చెప్పాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు బతుకమ్మ పండుగ సంబరాలు జరుగుతాయని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఈ నెల 21వ తేదీన వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల

మిగతా 2 లో..

# సంపాదకీయం

## అసెంబ్లీకి రానినేతలు అవసరమా ?

తెలుగు రాష్ట్రాల్లో చాలా విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అధికారం కోల్పోవడంతో విమర్శలే లక్ష్యంగా విపక్షంలో ఉన్న పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని ఎపిలో విపక్ష వైకాపా అధినేత జగన్ మొండిపట్టుతో ఉన్నారు. విపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. ఇక తెలంగాణలో విపక్ష హోదా ఉన్నా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. అధికారం ఉంటే తప్ప అసెంబ్లీలో అడుగు పెట్టేది లేదన్న ధోరణిలో ఉన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న తరవాత అసెంబ్లీకి రావాల్సిందే. సమస్యలపై చర్చించాల్సిందే. అలా కాకండా జీతభత్యాలు మాత్రం ఠంచనుగా ఎత్తుకుంటున్నారు. ప్రజల సొమ్ము తింటున్న ఈ ఇద్దరు నేతలు ఇంత బాధ్యతారహితంగా ఉంటున్నారు. ఇలాంటి సమయాల్లో చట్టప్రకారం ఏం చేయాలన్నది ఆలోచన చేయాలి. ఇలాంటి వారిపై కొరడా ఝులిపిం చాలి. వారిని ఎమ్మెల్యేలుగా అనర్హులను చేయాలి. మళ్లీ ఎన్నుకోకుండా చూడాలి. ఇకపోతే అధికారంలో ఉండగా అప్పులు చేసి, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఈ ఇద్దరూ కలిసి అప్పుల ఊబిలోకి నెట్టారు. ఇప్పుడేమో ఉన్న ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయని గగ్గోలు పెడుతున్నారు. నిజానికి వీరు ఎందుకు అప్పులు చేశారు.. ఎందుకు దివాళా తీయించారన్న దానికి సమాధానం లేదు. దేశంలో బహుశా ఇంతగా అప్పుల బారినపడ్డ రాష్ట్రాలు లేవేమో. అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తూ అనుత్పాదక రంగాలకు విపరీతంగా దుబారా చేసారు. వీటినే అభివృద్ధి, సంక్షేమం అంటూ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకునే పనిలో ఉన్నాయి. ఆర్థిక క్రమశిక్షణతో పాటు, రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టి కరచిపోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ప్రధానంగా అభివృద్ధి పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ అప్పుల నుంచి బయటపడే మార్గాలు కూడా కనిపించడం లేదు. అలాగే అభవృద్ధి పూర్తిగా కుంటుపడింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో విపక్షాలను దెబ్బతీయడం, విమర్శలను సహించక పోవడం వంటి చర్యలతో ఇద్దరు సిఎంలు నిరంకుశంగా పనిచేయడం ద్వారా తెలుగు రాష్ట్రాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాంటి రాష్ట్రాలను గాడిలో పెట్టాల్సిన ప్రస్తుత సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఆలోచన చేయడం లేదు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ప్రజల్లో పలచన అయి, అధికారం కోల్పోయి, అసెంబ్లీకి రానని మంకు పట్టుతో ఉన్నారు. పార్టీలను అణగదొక్కడంలో కెసిఆర్ చేసిన కృషి ఇప్పుడు ఆయనకే ఎదురు తిరిగింది. కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేయాలన్న కుట్రతో చేసిన ప్రయత్నాలు బెడిసి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా చేశారు. దీంతో ఆయనా అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారు. కాంగ్రెస్, బిజెపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించలేదు. వారి దెబ్బకు బిఆర్ఎస్ ఉనికిలేకుండా పోయింది. ఇలాంటి రాజకీయ నేతలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచనచేయాలి. నిజాయితీ లేని రాజకీయ నేతలను పక్కన పెట్టడం నేర్చుకోవాలి. అసెంబ్లీకి రాని నేతలు ప్రజలకు ఏం సేవ చేస్తారో చూస్తున్నాం. అధికారంలో ఉన్నా మేలు చేయలేదు. విపక్షంలో ఉన్నా మేలు లేదని కెసిఆర్, జగన్‌లు నిరూపించారు. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30 ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను,ఆకాంక్షలను పట్టించుకోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా ఇప్పుడు అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. బిజెపి అక్కడ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారు. నిరాశా నిస్పృహలతో ఉన్న మమతా బెనర్జీ బిజెపి నేతలపై దాడులకు దిగుతోంది. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల మనసెరిగి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు. తెలంగాణల కూడా తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ప్రతిపక్ష పాత్రకే పరిమితం అయ్యారు. ఇలాంటి దుస్తితి ఎదుర్కోవాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. పశ్చిమబెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఏ తప్పు చేశారో తెలంగాణలో కూడా కేసీఆర్ అదే తప్పు చేసారు. పశ్చిమ బెంగాల్‌లో బలంగా ఉన్న వామపక్షాలను మమతా బెనర్జీ బలహీనపరిచారు. ఎపిలో కూడా జగన్ టిడిపిని తిట్టడం,కేసులు పెట్టడం, లేపేయడం వంటి చర్యలకు ప్రోత్సాహం ఇవ్వండం తో ప్రజలు తిరిగి టిడిపిని ఎన్నుకున్నారు. ప్రజలు మెచ్చేలా పాలన అందించినంతవరకు పాలక పార్టీకి దిగులు లేదు. అయితే ఇది విస్మరించి వ్యహరించడంవల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్‌లు గడ్డు పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. వారు అసెంబ్లీకి వచ్చి తమ హయాంలో మంచిచేస్తే మంచిని చెప్పాలి. విపక్షంగా ప్రజల పక్షాన పోరాడాలి. సమస్యలపై నిలదీయాలి. కానీ అధికార పక్షం ఎదురుదాడిని తట్టుకోలేక భయంతో అసెంబ్లీకి ముఖం చటేస్తున్నారు. ఇప్పుడు భారతీయ జనతాపార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోంది. బీజేపీ ఇంతలా బలం పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించడంలేదు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వా మ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. అసెంబ్లీకి వెళ్లకుంటే నష్టపోయేది జగన్, కెసిఆర్‌లు మాత్రమేనని గుర్తించాలి.

## అమెరికాలో తెలంగాణ వాసి మృతి

మొదటిపేజీ తరువాయి..

జరగగా, వారిలో ఒకరు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్నేహితుల మధ్య వివాదం సద్దుమణగకపోవడంతో కాల్పులు జరిపారు. దురదృష్టవశాత్తు ఒక బుల్లెట్ అమీరుద్దీన్‌కు తగలడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. చికాగోలో ఉంటున్న మృతుడి మామయ్య ఘటనాస్థలానికి వెళ్ళారు. అతను మృతి చెందిన విషయాన్ని స్నేహితులు తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారు కన్నీరుమున్నీరవుతున్నారు.

# యూకే స్కాలర్‌షిప్స్‌కు పచ్చజెండా!



మొదటిపేజీ తరువాయి..

మెరుగుపరిచడానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. దీనికి లిండీ కామెరాన్ సానుకూలంగా స్పందించారు.అనంతరం, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టులో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు. దీంతోపాటు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జీసీసీ), ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ వంటి కీలక రంగాల్లో పెట్టుబడులు పెట్టేడానికి ముందుకు రావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదనలన్నింటికి బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ సానుకూలంగా స్పందించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంతో తెలంగాణ–బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడతాయని భావిస్తున్నారు.

# హైదరాబాద్‌లో కుంభవృష్టి..

మొదటిపేజీ తరువాయి..

జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఫిల్మ్‌నగర్, ఎర్రగడ్డ, యూసఫ్‌గూడ, అమీర్‌పేట, బోరబండ, చార్మినార్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు– తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, సూర్యాపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు– తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీచేసింది. సూర్యాపేట, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉ ందని వెల్లడించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని.. అక్కడక్కడ ఉ రుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. శుక్ర, శనివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఉ రుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలుపడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు సగటున సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించిందని ఉందని తెలిపింది. మధ్యప్రదేశ్ మధ్య ప్రాంతాల నుంచి పశ్చిమ–మధ్య అనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతం వరకు తూర్పు విదర్భ, తెలంగాణ, దక్షిణ తెలంగాణ, దక్షిణ కోస్తాంధ్ర మీదుగా సగటు– సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి కొనసాగుతుందని వాతావరణశాఖ వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు దంచికొట్టాయి. మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట, హైదరాబాద్, పలు పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ముషిరాబాద్ పరిధిలోని భోలక్‌పూర్‌లో 15.5 సెంటీ–మీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. రైల్వే స్టేషన్, ప్యాట్నీ, ప్యారడైస్, బేగంపేట, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, మారేడుపల్లి, సీతాఫల్‌మండి ప్రాంతాల్లో రహదారులు వరదనీటితో నిండిపోయాయి. మనోహర్ థియేటర్ సమీపంలో రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు, ఆఫీస్ నుంచి వచ్చే వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖల వారు రహదారులపై నీటిని పంపేందుకు ప్రయత్నిస్తున్నారు. పాతబస్తీ ఛత్రినాక నుంచి ఉప్పు గూడ రైల్వే స్టేషన్‌కు వెళ్లే రోడ్డు మార్గంలో భారీగా వరదనీరు ప్రవహిస్తోంది. ఈ నీటిలో చిక్కుకున్న వారిని జేసీబీ సహాయంతో సురక్షిత ప్రాంతానికి తరలించారు. భారీ వర్షాల నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ట్రాఫిక్, హైడ్రా బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. ఆఫీసుల నుంచి వాహనదారులు ఒకేసారి కాకుండా విడతల వారీగా రావాలని అధికారులు సూచిస్తున్నారు. ఉ పరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో 3 రోజుల పాటు తేలిక నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మరోవైపు సుచిత్ర, కొంపల్లి, గండిమైసమ్మ, దుండిగల్, గుండ్లపోచంపల్లి, సూరారం, జీడిమెట్ల, చింతల్, షాపూర్ నగర్, గాజుల రామారం, జగద్గిరిగుట్ట, బాలానగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాల్లోని కాలనీల్లోకి వరదనీరు చేరింది. రహదారులు కనిపించకుండా నీటితో నిండిపాయాయి. బేగంపేట మోతిలాల్ నెహ్రూ పార్క్ కాలనీలోని అపార్ట్ మెంట్ సెల్లార్లలోకి భారీగా వరదనీరు చేరడంతో ప్రజలు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. బల్దియా సిబ్బంది స్పందించి వరదనీటిని తొలగించాలని అపార్ట్‌మెంట్ వాసులు కోరుతున్నారు. సికింద్రాబాద్ ఈస్ట్ మారేడుపల్లి పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు రాత్రి నుంచి వరద నీటిలోనే గడుపుతున్నారు. కాలనీలోని ఓ ఇంట్లోకి మోకాళ్లలోతు నీరు చేరడంతో సామాగ్రి పూర్తిగా తడిసిపోయింది. వర్షం పడిన ప్రతిసారి తమ పరిస్థితి ఇలాగే ఉందని కాలనీ వాసులు వాపోతున్నారు. లింగంపల్లి హుడా ట్రేడ్ సెంటర్ లోని అపార్ట్‌మెంట్‌లో సెల్లార్‌లో వరద నీరు చేరి నివాసితులు ఇబ్బందులు పడుతున్నారు.కాగా హైదరాబాద్ లోని అఫ్జల్ సాగర్ డ్రైనేజీలో ఆదివారం భారీ వర్షానికి మామ, అల్లుడు కొట్టుకుపోయిన సంగతి తెలిసింది. ఐదు రోజులుగా కొనసాగుతున్న గాలింపు చర్యల్లో ఒకరి మృతదేహం లభ్యమైంది. నల్గొండ జిల్లాలోని మూసీ నదిలో అర్జున్ మృతదేహాన్ని సహాయక సిబ్బంది గుర్తించారు. వెంటనే సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు అక్కడి బయలుదేరి వెళ్లారు. మరొకరి మృతదేహం కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.



గత ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో ముషీరాబాద్ వినోభానగర్ కు చెందిన దినేశ్, మల్లేపల్లి అఫ్జల్ సాగర్‌కు చెందిన అర్జున్, రాము వరద నాలాలో కొట్టుకుపోయారు. హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది గత 5 రోజులుగా వరద నాలాలను జల్లెడపట్టినా ఫలితం దక్కలేదు. గౌలిగూడ నుంచి ఎంజీబీఎస్, చాదర్‌ఘాట్, ముషారాంబాద్ మీదుగా నాగోల్ వరకు వెతికామని సహాయక సిబ్బంది తెలిపారు. అయినా బాధితుల జాడ లభించలేదు. ఇవాళ నల్గొండ జిల్లాలోని మూసీ నదిలో అర్జున్ మృతదేహం లభ్యమైంది. అతనితో పాటు మిస్ అయిన రాము మృతదేహం కోసం అదే ప్రాంతాల్లో డీఆర్ఎఫ్ సిబ్బంది గాలిస్తున్నారు.మరోవైపు డ్రైనేజీలో పడి దినేశ్ భార్య రాజేశ్వరి, మూడేళ్ల కుమారుడు, అతని తల్లిదండ్రులతో నాలా పొడవునా తిరుగుతోంది. ఆదివారమే మ్యాన్ హోల్‌లో గుర్తించిన దినేశ్ ద్విచక్రవాహనాన్ని మంగళవారం డీఆర్ఎఫ్ బృందాలు వెలికి తీశాయి. అప్పుడు అక్కడే రోడ్డును పగులగొట్టి సిబ్బంది లోపలికి దిగి వెతికారు. అక్కడ ఎలాంటి ఆనవాళ్లు లేవంటూ బయటకు వచ్చేశారు. అప్పటి నుంచి నాలా వెళ్లే అన్ని మార్గాల్లో డీఆర్ఎఫ్ సిబ్బంది గాలిస్తున్నారు. మూసీలో డ్రోన్ల సాయంతోనూ గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన ముగ్గురిలో ఇవాళ్టికి అర్జున్ మృతదేహం మాత్రమే లభ్యమైంది. మిగిలిన ఇద్దరు కోసం డీఆర్ఎఫ్ గాలింపు తీవ్రం చేసింది.

## ఈపీఎఫ్‌ఓలో కీలక సంస్కరణలు..

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు 'పాస్‌బుక్ లైట్' పేరుతో ఈపీఎఫ్ఓ ఒక నూతన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కొత్త విధానాన్ని కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ప్రకటించారు.ఇంతకాలం పీఎఫ్ సభ్యులు తమ పాస్‌బుక్ వివరాలను తెలుసుకోవాలంటే మెంబర్ పోర్టల్‌లో లాగిన్ అయి, అక్కడి నుంచి ప్రత్యేకంగా పాస్‌బుక్ పోర్టల్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఈ ప్రక్రియను సులభతరం చేస్తూ, ఇప్పుడు మెంబర్ పోర్టల్‌లోనే నేరుగా 'పాస్‌బుక్ లైట్' ద్వారా తమ కంట్రిబ్యూషన్లు, విత్‌డ్రాయల్స్, బ్యాలెన్స్ వంటి ముఖ్యమైన వివరాలను తెలుసుకోవచ్చు. అయితే, గ్రాఫికల్ డిస్‌ప్లేతో కూడిన పూర్తిస్థాయి పాస్‌బుక్ కోసం పాత పోర్టల్ కూడా అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు.దీంతో పాటు, ఉద్యోగం మారినప్పుడు పీఎఫ్ ఖాతా బదిలీకి సంబంధించిన 'అనెక్చర్–కె' (ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్)ను ఇకపై సభ్యులు నేరుగా మెంబర్ పోర్టల్ నుంచి పీడీఎఫ్ రూపంలో డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కూడా కల్పించారు. గతంలో ఈ పత్రాన్ని కేవలం పీఎఫ్ కార్యాలయాల మధ్య మాత్రమే పంచుకునేవారు. ఈ నూతన విధానంతో పీఎఫ్ బదిలీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత వస్తుందని, తమ బ్యాలెన్స్, సర్వీస్ కాలాన్ని సరిగ్గా బదిలీ చేశారో లేదో సభ్యులు సులభంగా నిర్ధారించుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది.మరో ముఖ్యమైన సంస్కరణలో భాగంగా, పీఎఫ్ క్లెయిమ్‌ల ఆమోద ప్రక్రియను కూడా వేగవంతం చేశారు. గతంలో పీఎఫ్ బదిలీలు, సెటిల్‌మెంట్లు, అడ్వాన్సుల వంటివాటికి ఉన్నతాధికారుల నుంచి పలు దశల్లో ఆమోదం అవసరం కావడంతో జాప్యం జరిగేది. ఇప్పుడు ఈ ఆమోద ప్రక్రియను సరళీకృతం చేసి, క్లెయిమ్‌లను వేగంగా పరిష్కరించేందుకు వీలు కల్పించారు. దీనివల్ల సభ్యులకు సేవలు త్వరగా అందడంతో పాటు, క్షేత్రస్థాయి కార్యాలయాల్లో జవాబుదారీతనం పెరుగుతుందని అధికారులు వివరించారు. మొత్తంగా ఈ నూతన సంస్కరణలన్నీ సభ్యుల సౌలభ్యం, పారదర్శకత, సంతృప్తిని పెంచడమే లక్ష్యంగా ప్రవేశపెట్టినట్లు ఈపీఎఫ్ఓ వెల్లడించింది.

## ప్రోటోకాల్ విస్మరించిన సిరిసిల్ల కలెక్టర్

మొదటిపేజీ తరువాయి..

ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు స్వాగతం పలకడంలో కలెక్టర్ నిర్లక్ష్యం వహించారు. ఈ విషయంపై బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎంవోకు ఆది శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. దీంతో ఈ సంఘటనకు సంబంధించి రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని కలెక్టర్ కు నోటీసులు జారీ చేసింది ప్రభుత్వం. అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిబంధనలు పాటించకుండా వ్యవహారించిన తీరును సర్కార్ తప్పుబట్టింది. రోజురోజుకూ వివాదాస్పదంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మారుతున్నారని సర్కార్ సీరియస్ అయింది.ఓ భూ నిర్వాసితుడి విషయంలోనూ నిన్న కోర్టు ఆయనకు వారెంట్ జారీ చేసింది. ఈ క్రమంలో ఈరోజు(గురువారం) జిల్లావ్యాప్తంగా ఆది శ్రీనివాస్‌కు మద్దతుగా నిరసన తెలిపారు బీసీ సంఘాల నేతలు. ఈ మేరకు కలెక్టర్ సంజయ్ ఝాకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీ–సులు జారీ చేశారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల్లోపు వివరణ ఇవ్వాలని సీఎస్ ఆదేశించారు. ఈ విషయంపై నిన్న (బుధవారం) ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎంవోకు ఫిర్యాదు చేశారు ఆది శ్రీనివాస్ . దీంతో ఈ సంఘటనకు సంబంధించి రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని కలెక్టర్ కు నోటీసులు జారీ చేసింది ప్రభుత్వం. అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిబంధనలు పాటించకుండా వ్యవహారించిన తీరును సర్కార్ తప్పుబట్టింది. రోజురోజుకూ వివాదాస్పదంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మారుతున్నారని సర్కార్ సీరియస్ అయింది.

ఓ భూ నిర్వాసితుడి విషయంలోనూ నిన్న కోర్టు ఆయనకు వారెంట్ జారీ చేసింది. ఈ క్రమంలో గురువారం) జిల్లావ్యాప్తంగా ఆది శ్రీనివాస్‌కు మద్దతుగా నిరసన తెలిపారు బీసీ సంఘాల నేతలు. ఈ మేరకు కలెక్టర్ సంజయ్ ఝాకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల్లోపు వివరణ ఇవ్వాలని సీఎస్ ఆదేశించారు. కలెక్టర్ ఇచ్చే వివరణను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## హైదరాబాద్ బ్రాండ్‌ను కాపాడుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

జీహెచ్ఎంసీ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ, కేంద్ర సహాయ పథకాలు, ప్రాజెక్టుల అమలు స్థితిపై గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ అంటే కేవలం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్



సిటీ– మాత్రమే కాదు.. నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది. నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు జలమయమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటీ–వల వర్షాల కారణంగా నాంపల్లిలో ఇద్దరు, సంతోష్‌నగర్‌లో ఒకరు నాలాలో కొట్టు–కుపోవడం దురదృష్టకరం. ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు– అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి.. నగర ప్రాధాన్యతను గుర్తుంచుకొని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలని సూచించారు. ఏ బస్తీకి వెళ్లినా వర్షపు నీరు, వరదలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ సిస్టం దెబ్బతిని.. తాగునీటిలో కలిసిపోతోంది. అన్నీ రిస్టోర్ చేసి శుభ్రం చేయాలి. స్కూల్స్, కమ్యూనిటీ– హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టల్స్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కరించుకోవాలని కిషన్‌రెడ్డి అన్నారు. దిశ సమావేశంలో ఎంపి ఈటెల రాజేందర్ సహా పలువురు నేతలు, కలెక్టర్ హరిచందన తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

మొదటిపేజీ తరువాయి..

ఆలయం వద్ద బతుకమ్మ సంబరాలు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. గిన్నిస్ బుక్ రికార్డులో చేరే విధంగా సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. బతుకమ్మ పండుగ బాధల నుంచి పుట్టిందని చరిత్రలో ఉందని వివరించారు. కొత్తగా కవులను, రచయితలను పిలిచి వారితో చర్చించి బతుకమ్మ పాటలు పాడేలా ప్లాన్ చేస్తామని పేర్కొన్నారు. బతుకమ్మ జరిగే ప్రాంతంలో ఘనంగా ఏర్పాట్లు– చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కూడా మన సంస్కృతి తెలిసేలా ఏర్పాట్లు– చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. బతుకమ్మ పండుగ చేసుకున్న తర్వాత చెరువులో వదలాలని...అందుకు తగిన ఏర్పాట్లు– చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ పండుగపై అవగాహన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. బతుకమ్మ పండుగ ముఖ్య ఉద్దేశం అందరూ కలిసి ఆత్మీయంగా చేసుకోవాలని. ఇది వ్యక్తుల కార్యక్రమం కాదు అందరి పండుగ అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కొందరు బతుకమ్మ పండుగను రాజకీయం



చేశారని టీ–పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వివిధ రకాల పాటలతో బతుకమ్మను రాజకీయం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ సంప్రదాయం బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. మొదటిరోజు చేసుకునే ఎంగిలి పువ్వు బతుకమ్మ దగ్గరి నుంచి చివరి సద్దుల బతుకమ్మ వరకు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని కాంగ్రెస్ శ్రేణులు ముందుకు వెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగపై కొన్ని అపోహలు ఉన్నాయని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ పండుగ.. తెలంగాణ సంప్రదాయమని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో బతుకమ్మ కుంట బతుకమ్మ కోసం మళ్లీ వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## అమీర్ పేట్... సిద్ధంగా ఉండు! నీ అభిమాన షాపింగ్ గమ్యం ఇదిగో వచ్చేసింది!



వాల్యూ జోన్ హైపర్ మార్కెట్ అటు పటాన్చెరు, ఇటు నాచారం వాసుల్ని కనువిందు చేసిన తర్వాత ఇప్పుడు హైదరాబాద్ నడిబొడ్డున అమీర్పేట్ వాసుల్ని (పిల్లర్ నంబర్ 1081) అద్భుతమైన షాపింగ్ అనుభూతితో అలరించ బోతోంది.

అవునండీ... నిజం! 75,000+ చ.అ.ల విస్తీర్ణంతో రూపకల్పన చేసిన వాల్యూ జోన్ హైపర్ మార్కెట్ అన్ని కుటుంబాల వారికీ సరికొత్త ఏకైక షాపింగ్ గమ్యం–అపురూపమైన విలువతో, వైవిధ్యంతో, ఇంతవరకు మీరు కనీవినీ ఎరుగని విస్తృతమైన స్థాయిలో

అద్భుతాలు సృష్టించబోతోంది!

అమీర్ పేట్ వాల్యూ జోన్ విశేషాలు ఇవిగో!

- 75,000+ చ.అ. విస్తీర్ణంలో విసూత్న షాపింగ్ విస్మయం!
- 6,500+ గ్రాసరీలు & హోమ్ నీడ్స్, వాల్యూడీల్స్!
- 2,500+ మెనే వేర్, వుమెన్స్వేర్ & కిడ్స్వేర్ ఫ్యాషన్ స్టైల్స్
- 2,000+ 'బై 1 – గెట్ 1' ఆఫర్లు – అన్ని కేటగిరీలపై!
- 100+ జాతీయ & అంతర్జాతీయ బ్రాండ్లు ఒకే చోట!

పర్వదినాల ప్రత్యేకం:

రానున్న పండగలను దృష్టిలో ఉంచుకుని, అమీర్పేట్ వాల్యూ జోన్ అనేక ప్రత్యేకమైన ఆఫర్లు సమర్పిస్తోంది. ముఖ్యంగా దసరా నవరాత్రుల సందర్భంగా అన్ని ఫ్యాషన్లు, గ్రాసరీలు, హోమ్ వేర్, పర్వదినాల వస్తుసామగ్రిపై విశేషమైన ప్రత్యేక ఆఫర్లతో మీ ముందుకు వస్తోంది. వీటిలో పట్టుచీరలు, పండుగ వస్త్రాలు, పర్వదిన బహుమతులు, అలంకరణ సామగ్రి, ఆకర్షణీయ మైన డిజైనర్ కలక్షన్స్ ఇంకా ఎన్నో, ఎన్నెనో ఉన్నాయి.



ఫ్యాషన్, కిరాణా, సాధారణ వస్తువులు, గృహఅవసరాలు అన్నింటినీ ఒకే చోటున అందించడం ద్వారా, వాల్యూ జోన్ ప్రతి సందర్శనను ఒక వేడుకలా మార్చుతుంది. ఇది కేవలం షాపింగ్ మాత్రమే కాకుండా, పూర్తి కుటుంబ విహార యాత్రగా అనిపిస్తుంది.





కుటుంబంలోని అన్ని తరాల వారికి అత్యంత సులభంగా, స్నేహపూర్వకమైన షాపింగ్ అనుభూతిని పంచేందుకు కావలసిన అన్ని సదుపాయాలూ ఇందులో ఉన్నాయి. అందుబాటులో సువిశాలమైన కొనుగోలు కౌంటర్లు, అనేక సంఖ్యలో చెక్ అవుట్ కౌంటర్లు, పండగ వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ, కనులవిందు చేసే ఆకర్షణీయమైన విజువల్ డిస్ప్లేలు లాంటివి అమీర్పేట్ వాల్యూ జోన్ లో అడుగడుగునా షాపింగ్ ప్రియుల్ని అలరిస్తాయి. కుటుంబ సమేతంగా మరీ మరీ రప్పిస్తాయి.

అధినేతలు ఏమంటున్నారో చూడండి:

శ్రీ పొట్టి వెంకటేశ్వర్లు (వ్యవస్థాప కుడు & అధ్యక్షుడు); "కుటుంబంలోని అన్ని తరాల వారినీ దృష్టిలో ఉంచుకుని

సరిసాటి లేని విలువ, ఎంపిక, నాణ్యతలతో కూడిన గొప్ప షాపింగ్ అనుభూతిని హైదరాబాద్ నడిబొడ్డున అమీర్పేట్లో అందించడం మేము గర్వకారణంగా భావిస్తున్నాం."

శ్రీ శీర్న రాజమౌళి (వ్యవస్థాప కుడు & మేనేజింగ్ డైరెక్టర్): "మరో స్థాయికి చెందిన షాపింగ్ అనుభూతిని మా అమీర్పేట్

షాపింగ్ జోన్ అందరికీ అందిస్తుందని మేము హామీ ఇస్తున్నాం."

శ్రీ టి. ప్రసాద్ రావు (వ్యవస్థాప కుడు & హోల్ టైం డైరెక్టర్): "పొదుపును, వైవిధ్యాన్ని చేకూర్చే సంతోషకరమైన షాపింగ్ను అమీర్పేట్లో అందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది."

విజయవంతమైన తెలుగు చిత్రం "లిటిల్ హార్ట్స్" తారలు మౌళి తనూజ్ ప్రశాంత్, శివాని నగరం అమీర్పేట్ వాల్యూ జోన్ శుభారంభం సందర్భంగా షాపింగ్ ప్రియుల్ని తమ అందచందాలతో స్వాగతం పలుకుతూ అలరించబోతు న్నారు. అమీర్పేట్తో పాటు విశ్వన గరంలోని వివిధ ప్రాంతాలకు మా వాల్యూ జోన్ అతిత్వరలో విస్తరించబోతోందని, హైపర్ మార్కెట్ షాపింగ్కి సరికొత్త నిర్వచనం పలుకుతూ జంటనగ రాల వాసులకు మరింత చేరువ కాబోతోందని సవినయంగా తెలియజేస్తున్నాం.

భారతదేశంలోని అతి పెద్ద హైపర్ మార్కెట్... మీ కోసం వచ్చేసింది అమీర్పేట్!

# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

**మొదటిపేజీ తరువాయి..**

ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే ఈసీ కళ్లప్పగించి చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు అయిపోతే.. ఇంకొక రాష్ట్రంలో.. ఇలా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సమయానికి లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇందుకోసం కేంద్రీకృత సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి.. కాంగ్రెస్ బూత్‌ల నుంచి ఓట్లు– తొలగించారని వివరించారు. ఇందుకు ప్రత్యేక ఉదాహరణగా 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు బలమైన ఓటు– బ్యాంక్ ఉన్న బూత్‌ల నుంచి వేలాది ఓట్లు తొలగించినట్లు– వెల్లడించారు. వేరే రాష్ట్రాల ఫోన్ నెంబర్లు, నకిలీ లాగిన్‌లు ఉపయోగించి ఓటర్ పేర్లు తొలగించారన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ ఉపయోగించారని స్పష్టం చేశారు. ఒక ఎన్నిక తర్వాత ఒక ఎన్నికలో.. భారతదేశం అంతటా లక్షలాది మంది ఓటర్లను.. వివిధ వర్గాలను, ప్రధానంగా ప్రతిపక్షానికి ఓటు– వేస్తున్న వర్గాలను, తొలగింపు కోసం ఒక సమూహం క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి మేము 100 శాతం రుజువును కనుగొన్నాము. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. రాజ్యాంగాన్ని ప్రేమిస్తున్నాను. ప్రజాస్వామ్య పక్రియను ప్రేమిస్తున్నాను. నేను ఆ పక్రియను రక్షిస్తున్నాను. మీరు నిర్ణయించగల 100 శాతం రుజువు ఆధారంగా కాకుండా నేను ఇక్కడ ఏమీ చెప్పబోవడం లేదు. తీర్పు మీదేనని రాహుల్ గాంధీ అన్నారు.ర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఎవరో 6,018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారని.. చివరికి ఎవరో పట్టుబడ్డారన్నారు. ఇది చాలా నేరాల మాదిరిగానే యాదృచ్ఛికంగా పట్టుబడినట్లు– తెలిపారు. ఈ తొలగింపు ప్రయత్నాలు కేవలం నాశనం చేస్తున్నవారిని రక్షిస్తున్నారని భావించాల్సి ఉంటుందని తెలిపారు. కర్ణాటకలోని అలంద్‌లో ఆరువేల ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని





కాంగ్రెస్ పార్టీ గెలిచే బూత్‌ల్లోనే జరిగిందని వివరించారు. గోదాబాయి పేరుతో ఎవరో నకిలీ లాగిన్ సృష్టించి 12 మంది ఓటర్ల పేర్లు తొలగించారన్నారు. కానీ ఈ విషయం గోదాబాయికి తెలియదని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఫోన్ నెంబర్ల ద్వారా ఈ తతాంగం అంతా చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. వారంలోపు ఈసీ డేటా విడుదల చేయాలని.. లేకపోతే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగాన్ని విమర్శించారు. అలాగే ఓట్ల చోరీకి పాల్పడేవారిని ఎన్నికల సంఘం చీఫ్ రక్షిస్తున్నారని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ చేస్తున్న అభ్యర్థనలను విస్మరిస్తున్నారని అన్నారు. ఇది హైడ్రోజన్ బాంబ్ కాదని, దానిని త్వరలో పేలుస్తానని వెల్లడించారు. ఈ విమర్శలను ఎన్నికల సంఘం, భారతీయజనతా పార్టీ ఖండించింది. బాంబ్ తుస్సు అందని భాజపా ఎద్దేవా చేసింది.

# ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు

**మొదటిపేజీ తరువాయి..**

అన్నదాతలు. అధికారులు తమను పట్టించుకోవడం లేదని కేటీఆర్‌ను కలిశారు. మోమిన్‌పేట మండల గ్రామాల రైతులు. అనంతరం కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఫోన్‌లో మాట్లాడారు కేటీఆర్. పేద రైతుల భూములను గుంజుకొని వారికి అన్యాయం చేస్తే మరో లగచర్ల ఘటన చోటు చేసుకుంటుందని కలెక్టర్‌ను హెచ్చరించారు. అయితే, కలెక్టర్‌ను హెచ్చరించిన వీడియో వికారాబాద్ జిల్లా వాట్సాప్ గ్రూపుల్లో హల్‌చల్ చేస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అభాగ్యుల కన్నీళ్లు తుడవలేని అమానవీయ సర్కార్ ఇది అని కేటీఆర్ విమర్శించారు. అది ఎస్ఎల్‌బీసీ సొరంగం అయినా, సిగాచీ పరిశ్రమ అయినా, హైదరాబాద్ వరదలయినా, ప్రతి చోటా అదే నేరపూరిత నిర్లక్ష్యం, అదే చేతగానితనం అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. వరదనీటి నాలాల్లో ముగ్గురు గల్లంతై నాలుగు రోజులు దాటినా కాంగ్రెస్ సర్కార్ చేష్టలుడిగి చూస్తుందని మండిపడ్డారు. ప్రాణాలు ఎలాగూ కాపాడలేరు.. దురదృష్టవశాత్తూ ఎవరైనా మరణిస్తే కనీసం పార్థివదేహాలు అయినా వెలికితీయలేని అసమర్ధ ప్రభుత్వం ఇది! అభాగ్యుల కన్నీళ్ళు తుడవలేని అమానవీయ సర్కారు ఇది! అని కేటీఆర్ విమర్శించారు.

# రష్యాను వణికించిన భారీ భూకంపం

**మొదటిపేజీ తరువాయి..**

(యూఎస్జీఎస్) వెల్లడించింది. భూకంప తీవ్రతకు ఇళ్లలోని ఫర్నిచర్, ఇతర వస్తువులు తీవ్రంగా కంపించాయి. వీధుల్లో ఆపి ఉంచిన కార్లు సైతం అటూ ఇటూ ఊగిపోయాయి. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే, రష్యాకు చెందిన





భూభౌతిక సేవల విభాగం మాత్రం భూకంప తీవ్రత 7.4గా నమోదైందని, దీని తర్వాత ఐదుసార్లు భూమి స్వల్పంగా కంపించిందని పేర్కొంది. అమెరికా పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం తీర ప్రాంతాలపై ప్రమాదకరమైన అలలు విరుచుకుపడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ ఘటనపై కమ్చట్కా గవర్నర్ వ్లాదిమిర్ సోలోడోవ్ టెలిగ్రామ్ ద్వారా స్పందించారు. "ప్రస్తుతానికి ఎలాంటి ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలి. ద్వీపకల్పంలోని తూర్పు తీరానికి సునామీ హెచ్చరిక జారీ చేశాం. ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం" అని ఆయన తెలిపారు. పసిఫిక్ మహాసముద్రం చుట్టూ ఉండే "రింగ్ ఆఫ్ ఫైర్" అనే అత్యంత క్రియాశీలక టెక్టోనిక్ బెల్ట్ పై ఈ ప్రాంతం ఉండటం వల్లే ఇక్కడ తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి. గత జులైలో కూడా ఇక్కడ 8.8 తీవ్రతతో భూకంపం రాగా, దానివల్ల ఏర్పడిన సునామీ ఓ గ్రామాన్ని సముద్రంలోకి లాక్కెళ్లిన విషయం తెలిసిందే.

## దసరా ప్రయాణికులకు శుభవార్త

**మొదటిపేజీ తరువాయి..**

అక్టోబర్ 2 వరకు ఏకంగా 7,754 స్పెషల్ బస్సులను నడపనుంది. ఈ బస్సులలో, 377 సర్వీసులకు ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడింది. దీంతో ప్రయాణికులు ఇంటి నుంచే తమ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు, తద్వారా కౌంటర్ల వద్ద నిరీక్షణ తప్పించుకోవచ్చు. సెప్టెంబర్ 30 న సద్దుల బతుకమ్మ , దసరా రోజు రోజుల్లో సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా ఉండే అవకాశం ఉంది. ఈ రద్దీని తట్టుకోవడానికి ప్రధాన బస్టాండ్ల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులోకి వస్తాయి. అలాగే, పండుగలు ముగిసిన తర్వాత తిరిగి నగరానికి వచ్చేవారి సౌకర్యార్థం అక్టోబర్ 5, 6 తేదీల్లో కూడా ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఈ ప్రత్యేక బస్సుల ద్వారా, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. అదనపు ఛార్జీలు లేకుండానే సాధారణ బస్సుల టికెట్ ధరలకే ఈ సేవలు లభ్యం అవుతాయి. దసరా పండుగను ఆనందంగా జరుపుకోవడానికి ఊరెళ్లే ప్రయాణికులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు. మరిన్ని వివరాల కోసం టీ–జీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా సమీపంలోని బస్టాండ్‌లో విచారించవచ్చు. ఈ నెల 30న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2న దసరా పండగ ఉండటంతో సెప్టెంబర్ 27 నుంచే ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుందని ఆర్టీసీ అంచనా వేస్తోంది. దీనికి అనుగుణంగా బస్సులను సిద్ధం చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్‌తో పాటు కేపీహెచ్‌బీ, ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్ వంటి రద్దీ ప్రాంతాల నుంచి ఈ ప్రత్యేక బస్సులను నడపనున్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలకు కూడా ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ప్రయాణికుల సౌకర్యార్థం 377 ప్రత్యేక బస్సులకు ఆన్‌లైన్‌లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ, ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. "గత ఏడాదితో పోలిస్తే ఈసారి అదనంగా 617 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశాం. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో షామియానాలు, తాగునీరు, కుర్చీలు వంటి సౌకర్యాలతో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాం. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉంచేందుకు పర్యవేక్షక అధికారులను నియమించాం" అని ఆయన వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే ప్రత్యేక బస్సులకు అయ్యే డీజిల్ ఖర్చుల మేరకు మాత్రమే ఛార్జీలను సవరిస్తున్నట్లు సజ్జనర్ స్పష్టం చేశారు. ఈ సవరించిన ఛార్జీలు సెప్టెంబర్ 20, 27 నుంచి 30 వరకు, అలాగే అక్టోబర్ 1, 5, 6 తేదీల్లో నడిచే స్పెషల్ బస్సులకు మాత్రమే వర్తిస్తాయని, రెగ్యులర్ సర్వీసుల ఛార్జీలలో ఎలాంటి మార్పు ఉండదని ఆయన తేల్చిచెప్పారు. ప్రయాణికులు భద్రత లేని ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించవద్దని, ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా ప్రయాణించాలని ఆయన సూచించారు. ముందస్తు రిజర్వేషన్ల కోసం అధికారిక వెబ్‌సైట్ %ట్రీజూం:7/స్త్రంతీఎబం.ఱఅ% ను సందర్శించాలని, ఇతర వివరాల కోసం 040–69440000, 040–23450033 నంబర్లలో సంప్రదించాలని ఆర్టీసీ యాజమాన్యం కోరింది.

## పిల్లలకు విలువలను వారసత్వంగా ఇవ్వండి

హైదరాబాద్,సెప్టెంబర్18(సాక్ష్యం): పిల్లలకు వారసత్వంగా ఆస్తులు కాకుండా విలువలు, సంప్రదాయాలు, దేశభక్తిని నేర్పించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. కన్నవారిని, కన్నపిల్లలను, జీవిత భాగస్వామిని చంపుకుంటున్న ఘటనలు కలచివేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన విలువలే మనల్ని ఇలాంటి దురాగతాల నుంచి కాపాడతాయని హెచ్చరించారు. ఉప్పల్ నియోజకవర్గం కాప్రాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆత్మగౌరవం, దేశభక్తి విలువలు గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తమ ఆత్మగౌరవం కోసం ఎమ్మెల్యే పదవిని గడ్డిపోచలా వదిలివేశామని ఈటల రాజేందర్ అన్నారు. ఆత్మగౌరవం కోల్పోయి వచ్చే ఏ పదవి అయినా విలువలేనిదని ఆయన స్పష్టం చేశారు. స్వయంపాలన కోసమే తాము 20 ఏళ్లలో ఆరుసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచామని గుర్తు చేసుకున్నారు. . ఈ ఘటనలు ఎక్కడో జరుగుతున్నాయని అనుకోవద్దని, అవి మన ఇంటి గడపను కూడా తట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. మహనీయుల విగ్రహాలను స్థాపించడం, జయంతులు, వర్ధంతులు చేసుకోవడం కేవలం దండ వేయడానికి మాత్రమే కాదని, వారి చరిత్రను భావితరాలకు అందించడం కోసమని ఈటల అన్నారు. తెలంగాణ ప్రజల రక్త తర్పణాన్ని గుర్తుచేస్తూ, భారత స్వాతంత్ర్యం కోసం లక్షల మంది చేసిన పోరాటాలను, త్యాగాలను ఆయన కొనియాడారు.

## సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

న్యూఢిల్లీ,సెప్టెంబర్18(సాక్ష్యం): ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని వెల్లడించింది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించడం లేదు.. ఆన్‌లైన్‌లో మరెవరూ తొలగించలేరని కూడా వివరించింది. 2023లో అలంద్ అసెంబ్లీ నియోజవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసం ఎన్నికల సంఘమే ఫిర్యాదు చేసింది. రికార్డుల ప్రకారం.. అలంద్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికల్లో భాజపా అభ్యర్థి విజయం సాధించారు. 2023లో కాంగ్రెస్ నేత బీఆర్ పాటిల్ గెలుపొందారని ఈసీ వెల్లడించింది. ఇలా తొలగంపు అన్నది జరగదని కూడా ఇసి స్పష్టం చేసింది. ఇదిలావుంటే ఓట్ల తొలగింపు అంటూ రాహుల్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని భాజపా దుయ్యబట్టింది. రాహుల్‌కు రాజ్యాంగం, చట్టం అర్థం కావడం లేదు. 2014 నుంచి మోదీజీ సాధిస్తున్న విజయాలన్నీ నిజం కాదని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలకు, ఓటర్లకు అవమానం. ఆయన బాంబు గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని మాజీ కేంద్రమంత్రి రవిశంకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. ఆ బాంబ్ ఇలాగే ఉంటుందా..? వాళ్లు ఓటమిని చవిచూస్తున్నారు. ఈ సమయంలో వారు చేయాల్సింది దానిని అంగీకరించడం. కష్టపడి మీ స్థాయికి వస్తామనేలా వారి మాటలు ఉండాలి.


**CHANGE OF NAME**

I, PENUGONDA RADHIKA W/o. SAI BABA PENUGONDA, R/o. H.No. 8-7-92/5/18, Hasthinapuram North, Near BSNL Office, Saroor Nagar, Hyderabad, Telangana. Have changed my name from RADHIKA MEDA (Old Name) to PENUGONDA RADHIKA (New Name) for All purpose.


## డిపి స్కూళ్లో విద్యార్థిపై తోటి విద్యార్థుల దాడి

హైదరాబాద్,సెప్టెంబర్18(సాక్ష్యం) : ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థిపై దాడి ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణలపై నాచారం సీఐపై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. పుట్టిన రోజున.. బర్త్‌డే బంప్స్ పేరిట తోటి విద్యార్థులు చేసిన వికృత చేష్టలతో ఓ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. కొత్తపేటకు చెందిన విద్యార్థి(14) నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. ఆగస్టు 29న పుట్టినరోజు కావడంతో.. తోటి విద్యార్థులు మధ్యాహ్నం విరామ సమయంలో సరదాగా చేసిన చేష్టలతో ఆ విద్యార్థి మర్మంగానికి గాయమై రక్తస్రావమైంది. పిడిగుద్దుల ధాటికి రక్తం కారుతున్నా.. తోటి విద్యార్థులు వదల్లేదు. విషయం తెలిసి ప్రిన్సిపల్ ఆ విద్యార్థిని ఆసుపత్రికి తరలించి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు.

## మంథని కోర్టులో సమాచారం తీసుకున్న సిబిఐ

పెద్దపల్లి,సెప్టెంబర్18(సాక్ష్యం): రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించిన అడ్వకేట్ వామన్ రావు దంపతుల హత్య కేసులో సిబిఐ విచారణ ప్రారంభమైంది. వామన్ రావు దంపతుల హత్య కేసుకు సంబంధించిన విచారణ నిమిత్తం గురువారం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు మంథని కోర్టులో ప్రభుత్వ సమాచారాన్ని తీసుకున్నారు. అంతేకాకుండా వామన్ రావు స్వగ్రామమైన గుంజపడుగు వెళ్లి వివరాలను సేకరించారు. హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్‌రావు దంపతుల హత్య కేసులో ఏడుగురు నిందితులు బెయిల్‌పై ఉన్నారు. వామన్‌రావు దంపతుల హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందని తండ్రి కిషన్‌రావు ఆరోపణల నేపథ్యంలో సిబిఐ అధికారులు విచారణ ప్రారంభించారు. అనంతరం మంథని కోర్టు ప్రాంగణంలో వామన్ రావు తండ్రి కిషన్ రావు, తమ్ముడు చంద్రశేఖర్ నుంచి వివరాలను సిబిఐ అధికారులు సేకరించారు.

# బంగ్లా చొరబాటుదారులకు అండ

### ఓట్లచోరీ ఆరోపణల వెనక ఇదే లక్ష్యం
### రాహుల్ తీరుపై మండిపడ్డ అమిత్ షా

పాట్నా,సెప్టెంబర్18(సాక్ష్యం): ఓట్ల చోరీ అంటూ 'ఇండియా' కూటమి తప్పుడు ఆరోపణలు చేస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసిందన్నారు. బిహార్‌లోని డెహరీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటు–దారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ.. 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే బిహార్ చొరబాటు–దారులతో నిండిపోతుందని చెప్పండి. అదేవిధంగా 'ఓట్ల చోరీ' అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి భాజపా యత్నిస్తుందని గతంలో ఇదే తరహా ఆరోపణలు చేశారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు కదా' అని కాషాయ శ్రేణులను ఉద్దేశించి అమిత్ షా పేర్కొన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు అమిత్ షా ఈ పర్యటన చేపట్టారు. మగధ–శాహాబాద్ ప్రాంతంలోని 10 జిల్లాల నేతలతో సమావేశమయ్యారు. 2020 అసెంబ్లీ ఎన్నికలు, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ ఎన్డీయే పనితీరు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు– సమాచారం. అంతకుముందు సీఎం నీతీశ్ కుమార్ పాట్నాలో అమిత్ షాను కలిశారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని ఇటీ–వల ప్రధాని మోదీ సమక్షంలో నీతీశ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.


**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ ఆఫీస్: గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్- 500003

**ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి నోటీసు**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8)r/w రూల్ 9 (1)తో చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు

క్రింద పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తి అమ్మకం కోసం ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ICICI HFC) అనేక ఇ-వేలాలను నిర్వహించింది, అయితే, అటువంటి ఇ-వేలాలన్నీ విఫలమయ్యాయి. ఇప్పుడు, ఆసక్తిగల కొనుగోలుదారు కొనుగోలు చేయడానికి రూ. 10,00,000/- ఆఫర్‌తో ICICI HFCని సంప్రదించారు. ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, క్రింద ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం ప్రైవేట్ ఒప్పందం ద్వారా **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | కీసర సుబ్బారెడ్డి (రుణగ్రహీత) కీసర అనురాధ (సహ-రుణగ్రహీతలు) Lan No. LHSEC00001460422 | రెసిడెన్షియల్ ఫ్లాట్ నం.8, మొదటి అంతస్తు, ఈశ్వరి అపార్ట్‌మెంట్, ఇంటి నం. 1-8-81/ఎస్8 (పాత నం. 8-81), టెంపుల్ అల్వాల్, అల్వాల్ గ్రామం, గ్రేటర్ హైదరబాద్ మున్సిపల్ కార్పోరేషన్ అల్వాల్ సర్కిల్ క్రింద, ఆర్ఆర్ జిల్లా, తెలంగాణ | రూ. 28,57, 635.00/- సెప్టెంబర్ 16, 2025 | రూ. 10,00, 000/- / రూ. 1,00, 000/- | సెప్టెంబర్ 29, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 07, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 06, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో అక్టోబర్ 06, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో అక్టోబర్ 06, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.

పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లను సమర్పించమని సాధారణ ప్రజలను కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లు ICICI HFCకి అందకపోతే, తనఖా పెట్టిన ఆస్తిని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8) r/w రూల్ 9 (1) ప్రకారం సదరు ఆసక్తిగల కొనుగోలుదారుకు విక్రయించడం జరుగుతుందని ఇందుమూలంగా తెలియజేయబడింది.

తనిఖీ, అమ్మకం నిబంధనలు మరియు షరతులు లేదా బిడ్‌ల సమర్పణకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.

అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : సెప్టెంబర్ 19, 2025
ప్రదేశం : తెలంగాణ

**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106

# సాక్ష్యం



## నాణ్యత పరిమాణాలు పాటించాలి

### దుకాణ యజమానులకు హెచ్చరిక జారీ చేసిన మున్సిపల్ కమిషనర్ మల్లేశం

చండూరు, సాక్ష్యం:
మున్సిపాలిటీ పరిధిలో గల హొటల్స్, బెకరిలు, చికెన్, మటన్ మరియు ఫాస్ట్ ఫుడ్ షాపులపై గురువారం తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇట్టి





తనిఖీలో నాణ్యత పాటించకుండా మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లతో షాపుల యాజమానులు వ్యాపారం నిర్వహించడం జరుగుతుంది. కావున తనిఖీలో నాణ్యత పాటించని మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల ను వినియోగిస్తున్న హొటల్స్, బెకరిలు, చికెన్, మటన్ మరియు ఫాస్ట్ ఫుడ్ యాజమనుదారులకు మున్సిపల్ కమీషనర్, ఎల్. మల్లేశం రూ. 13,500/- లు జరిమానా విధించడం జరిగింది. ఇట్టి తనిఖీలో వార్డ్ అధికారులు జి. శ్రీరాములు, బి. సాయిరాం, ఏ. సాయిభారద్వాజ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎమ్. అరవింద్ రెడ్డి మరియు బిల్ కల్లెక్టర్స్ జి. మహేష్, జి. రమేష్ పాల్గొనడం జరిగింది.

## నేర్మట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

### సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ

చండూరు, సాక్ష్యం:
నేర్మట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. గురువారం నేర్మట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ నల్లగొండడిపో అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ,నేర్మట గ్రామానికి ఉదయం ఏడు గంటలకు నల్లగొండకు పోవడానికి, సాయంత్రం నాలుగు గంటలకు నల్లగొండ నుండి నేర్మట కు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. గతంలో మా గ్రామానికి బస్సు వచ్చేది అని, రోడ్డు పక్కల కంప చెట్లు ఉండడం వల్ల బస్సును బందు చేశారని, ఇప్పుడు రోడ్డు పక్కల కంప చెట్లు తొలగించారని ఆయన అన్నారు. కరోనా సమయంలో కూడా మా గ్రామానికి బస్సు ఉండేదని, గత కొంతకాలంగా బస్సు రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై ఆర్టీసీ అధికారులకు సమస్యను విన్నవించగా వెంటనే బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ హామీ ఇవ్వడంతో ఆయన ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే ఉదయం ఏడు గంటలకు వచ్చే బస్సు మన గ్రామానికి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ సంఘం మండల అధ్యక్షులు నాగిళ్ల శంకర్, గ్రామ ప్రజలు ఈరటి వెంకటయ్య, శంకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దేవదాయ మాజీ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి

చండూరు, సెప్టెంబర్ 18(సాక్ష్యం):
మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ బోయపల్లి సురేందర్ గౌడ్, యాదయ్య గౌడ్



కుటుంబాన్ని మునుగోడు బిఆర్ఎస్ ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో కలిసి ఆయన గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల సురేందర్ గౌడ్ తల్లి మాజీ సర్పంచ్ బోయపల్లి సత్తమ్మ మృతి చెందడంతో దశ దినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎంతపు మధుసూదన్ రావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్ , బిఆర్ఎస్ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్ , ఉపాధ్యక్షులు కూరపాటి సుదర్శన్, బోయపల్లి అనంత్ కుమార్, కూరుపాటి లక్ష్మయ్య,తేలుకుంట్ల జానయ్య , బోయపల్లి రమేష్ , ఇరిగి రామన్న, బోడ శ్రీకాంత్, దాసరి వెంకటయ్య, కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం:ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

### ఆర్వో ప్లాంట్ ఏర్పాటుచేసిన ఎంపీఎల్ కంపెనీని అభినందించిన ఎమ్మెల్యే వేముల

చిట్యాల, సెప్టెంబర్ 18(సాక్ష్యం):
వైద్యారంగాన్ని మరింత బలోపేతం



చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం ప్రాథమిక వైద్య కేంద్రంలో ఎంపీఎల్ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి ఆయన ప్రారంభించారు.మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపిఎల్ కంపెనీతో మాట్లాడి ఆర్ ఓ ప్లాంట్, వైద్య పరికరాలను ఏర్పాటు చేయించారని ఆయన కృషి చాలా గొప్పదన్నారు. ఈ సందర్భంగా ఎంపిఎల్ యాజమాన్యాన్ని అభినందించారు.ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి సమస్య పరిష్కారం దిశగా సిఎస్ ఆర్ ఫండ్స్ ను మీ కంపెనీ పరిసరాల్లో ఉన్న గ్రామాలలో వసతులు అభివృద్ధి పై ఖర్చు చేయాలని అన్నారు. పిహెచ్ సి లో విద్యుత్ సమస్య, ఆస్పత్రి ముందు రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు విషయమై ఎంపీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు చరవాణిలో సమస్యను పరిష్కరించాలని కోరారు. శాసనసభ్యులు వేముల మాట్లాడుతూ



ప్రజల సౌకర్యార్థం ఎం పి ఎల్ పరిశ్రమ సహకారంతో నియోజకవర్గాల్లోని అన్ని మండలాల ప్రభుత్వ ఆసుపత్రులలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం చిట్యాల పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాజమాన్యం ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్, వైద్య పరికరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి కృష్ణా నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,ఐపీఎల్ చైర్మన్ రామ్ నిరంజన్ అగర్వాల్, సీఈవో హితీష్ కుమార్, అగర్వాల్,విపి అజయ్ కుమార్, జిఎంలు నరసింహారావు,సదన్ బాబు,చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోదమోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి,వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, వైద్యులు డా ఈసం వెంకటేశం,డా సత్య నరేష్,డా ఉబ్బు నరసింహ,డా లక్ష్మి, ఎంపీఎల్ ప్రతినిధులు కరుణాకర్,డేవిడ్ రాజ్, సాగర్ల నరేష్,ఆసిఫ్ వినయ్ రెడ్డి, నాయకులు పిశాటి బీష్మా రెడ్డి,బొంతల అంజిరెడ్డి,మారగోని ఆంజనేయులు గౌడ్,ఏర్పుల పరమేష్,అంతటి నరసింహ గౌడ్,సురకంటి సత్తిరెడ్డి,కొంపెల్లి వెంకటరెడ్డి,కోనేటి కృష్ణ,కోనేటి ఎల్లయ్య,ఎండి ఇబ్రహీం,ఎండి ఇమ్రాన్,గోలి గణేష్,అరూరి శ్రీశైలం,అంశాల శ్రవణ్,బైకాని స్వామి,ఆస్పత్రి సిబ్బంది,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గొర్రెలకు నట్టల నివారణ మందులు అందించాలి

చౌటుప్పల్ సెప్టెంబర్ 18 (సాక్ష్యం):
చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ కేంద్రంలో పశు సంవర్ధక శాఖ ఏడి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు బండారు నరసింహ, మండల కార్యదర్శి కొండే శ్రీశైలంలు కోరారు. గొర్రెల మేకలు పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో శేఖర్ రెడ్డికి పలు సమస్యలపై గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండారు నరసింహ, కొండే శ్రీశైలం లు మాట్లాడుతూ.. జీవాలకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తుందని, కానీ, గత రెండున్నర సంవత్సరాలుగా గొర్రెల నట్టల నివారణ మందులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పెంపకం దారులు చేసేదేమీ లేక ప్రైవేటు మెడికల్ షాపులను ఆశ్రయిస్తున్నారని, వేలాది రూపాయలతో మందులను కొలుగోలు చేసి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే



గొర్రెలకు నట్టల నివారణ మందులు అందించాలని విన్నవించారు. అదేవిధంగా పశు సమర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పేర్కొన్నారు. గొర్రెలకు ప్రభుత్వం ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, 50సంవత్సరాలు నిండిన ప్రతి గొర్రెల, మేకల పెంపకందారులకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షుడు భీమనగొని బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు జెనిగల యాదయ్య, ఐలయ్య, మండల సహాయ కార్యదర్శి గజ్జి పాండు, అరిగె బీరప్ప, జంగయ్య, వెంకటేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ మచ్చ బొల్లారం డివిజన్ శివానగర్ లో ఎమ్మెల్యే సహకారం తో రాక్ కటింగ్ పనులు ప్రారంభం

అల్వాల్ సర్కిల్ సెప్టెంబర్ 18 (సాక్ష్యం న్యూస్)
అల్వాల్, మచ్చ బొల్లారం డివిజన్ లోని శివానగర్, గణేష్ ఎంక్లేవ్, రామలింగేశ్వర కాలనీ లో వర్షం వలన లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచి కాలనీవాసులకు ఇబ్బందిగా మారింది. దీనివలన డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి కాలనీవాసులకు ఇబ్బందికరంగా మారుతున్నందు వల్ల ఈ సమస్య ను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన కాలనీ వాసులు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ శివనగర్ లో పెద్ద బండ రాయి అడ్డుగా వస్తుందని దానిని కటింగ్ చేసి డ్రైనేజ్ పైప్ లైన్ వేసే



విధంగా చర్యలు తీసుకుంటున్నామని దానికి అయ్యే ఖర్చు ఎమ్మెల్యే భరించి కాలనీవాసులకు చేదోడువాదోడుగా ఉండాలని వారు కోరారు. దానికి ఎమ్మెల్యే స్పందించి తగిన సహాయ సహకారాలు అందచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ డోలి రమేష్, ప్రశాంత్ రెడ్డి, శోభన్ బాబు, హరిత ముదిరాజ్, కాలనీవాసులు రామ్మూర్తి, వీరయ్య , రమేష్ , సుల్తాన్ , శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి

### రైతు రాష్ట్ర నాయకుడు, జర్నలిస్ట్ విక్రమ్ రెడ్డి వేముల

ధర్మపురి(సాక్ష్యం):
ప్రభుత్వ యంత్రాంగం ముఖ్యంగా



వ్యవసాయ శాఖ రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని రైతు రాష్ట్ర నాయకులు మరియు ఎమ్మెల్యే/ఎంపీ/ఎమ్మెల్సీ పరాజితులు జర్నలిస్ట్ విక్రమ్ రెడ్డి వేముల అన్నారు గురువారం రోజున జగిత్యాల జిల్లాలోని ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని మండల మరియు డివిజన్ వ్యవసాయ అధికారుల కార్యాలయంలో శ్రీవినాయక రైతు మిత్ర సంఘము ,జైనా కోసునూర్ పల్లె ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ గారికి పలు అంశాలపై వినతిపత్రం సమర్పించి మాట్లాడుతూ... వరి విత్తనోత్పత్తి కంపెనీల ఆర్గనైజర్ల తీరువల్ల రైతులకు తీవ్రాతి తీవ్ర నష్టం జరుగుతుందని రబి పంట ధాన్యం డబ్బులు చెల్లించడం లేదని రైతులకు ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని సదురు ఆర్గనైజర్ల తో పాటు ఆయా కంపెనీలపై చర్యలు తీసుకోవాలని రైతులకు తగిన న్యాయం జరిగేవిధంగా చూడాలని తాను రిషి సీడ్ సాగు చేశానని ఆర్గనైజర్ కర్ర ప్రభాకర్ రెడ్డి రైతులకు సరిగ్గా చెల్లి%శీ%పులు చేయకపోగా స్పందించడం లేదని ఇలా తనతో పాటు ఎందరో రైతులు పలు కంపెనీల సాగు చేసి ఆందోళనకు గురి అవుతున్నారని రైతులను మోసం చేస్తున్న వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేపించాలని అదేవిధంగా సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు పొందేందుకు దరఖాస్తులు సమర్పించుకొన్న రైతులకు త్వరితగతిన మంజూరు అందించాలని అందులో జిల్లాలో నిర్వహణలో ఉన్న ఏకాయిక రైతు మిత్ర సంఘము గా శ్రీ వినాయక రైతు మిత్ర సంఘము కాబట్టి ఇట్టి సంఘాన్ని మరింత ప్రోస్సహించే%శీ%దుకు దరఖాస్తులందరు అర్హులు అయినందున 11మందికి ఆయా యూనిట్లు మంజూరుకు ఉన్నత కృషి సల్పాలని వారు కోరారు
ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక రైతు మిత్ర సంఘము అధ్యక్షుడు ఎన్నాం నర్సింహారెడ్డి, కార్యదర్శి బుక మల్లేష్,కార్యవర్గ సభ్యులు గంగయ్య,గౌరవ సలహా దారు వేముల కరుణాకర్ రెడ్డి తదితర దరఖాస్తు దారులు,రైతులు పలువురు పాల్గొన్నారు.

## గ్రామగ్రామానా హైందవ చైతన్యం, దేశం కోసం, ధర్మం కోసం శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక

సదాశివపేట, సాక్ష్యం న్యూస్:
సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా డాకూర్ శివ గౌడ్ ఎన్నిక సంగారెడ్డి జిల్లా శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక కమిటీ జిల్లా అధ్యక్షుడిగా డాకూర్ శివ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా



హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ జిల్లా శివశక్తి సమన్వయకర్త పట్నం సురేష్ నేత మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పపల్లి చంద్రశేఖర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. డాకూర్ శివ గౌడ్ ఎన్నో సంవత్సరాలుగా హిందూ చైతన్య కార్యక్రమాల్లో శివశక్తి వేదిక కార్యకలాపాలలో చురుకైన పాత్ర పోషించారు. సమాజానికి యువతకు ఆయన చూపిన మార్గదర్శకత్వం విశేషమని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్నం సురేష్ నేత మాట్లాడుతూ డాకూర్ శివ గౌడ్ గారి ఎన్నిక మా వేదికకు కొత్త శక్తిని ఇచ్చింది. భవిష్యత్తులో హిందూ చైతన్య వేదిక శివశక్తి మరింత బలంగా ముందుకు సాగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎలాంటి అనుమతులు లేకుండా నారాయణి షాపింగ్ మాల్

నారాయణ ఖేడ్
సెప్టెంబర్ 18( సాక్ష్యం న్యూస్ ):
నారాయణఖేడ్ పట్టణంలోని బసవేశ్వర చౌక్ లో గురువారం ప్రారంభం అయిన నారాయణి షాపింగ్ మాల్ కు అగ్నిమాపక,మున్సిపల్ శాఖల అనుమతులు లేవు.ఏదైనా నిర్మాణం చేపట్టిన మురికి కాలువ నుండి 3 ఫీట్ల వెనుకకు నిర్మాణం చేయాలి. నారాయణి షాపింగ్ మాల్ యాజమాన్యం షాప్ ఏర్పాటు కోసం రెండు వైపులా మురికి కాలువను




మూసివేయడమే కాకుండా,కరస్ గుత్తి రోడ్డులో జాతీయ రహదారి,రాయిపల్లి రోడ్డులో అర్%డ%బి తార్ రోడ్డు మీద 2 ఫీట్ల ఎత్తులో సుమారు 10 మీటర్ల దూరం ముందర సీసీ రోడ్డును ఏర్పాటు చేశారు. మాల్ వద్ద పార్కింగుకు స్థలం లేకపోవడంతో చౌక్ వద్ద ఒకవైపు రోడ్డును పూర్తిగా మూసివేయడంతో 3 రూట్లలోని వాహనాలు ఒకేదారిలో వెళ్ళాల్సి వస్తుంది. యాజమాన్యం, సిబ్బంది, వినియోగదారుల వాహనాలు రోడ్లపై నిలపడం వల్ల ట్రాఫిక్ జామ్ కావడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం కూడ ఉంది. అసలే జన%శీ% ఎక్కువగా ఉండే ప్రాంతంలో పార్కింగు స్థలం లేకున్న ఇరుకిరుకు స్థలంలో మాల్ ఏర్పాటు చేసిన ఏ ఒక్క శాఖ అధికారులు అటువైపు కూడ తొంగిచూడటం లేదంటే ఆంతర్యం ఏమిటో అర్ధం కావడం లేదు. రోడ్డుపైనుండి వాహనాలు తొలగించి, బస్సులు ఇతర వాహనాలు చౌరస్త చుట్టు తిరిగేలా, వాహన దారులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

సాక్ష్యం



## తల్లిదండ్రులకు చేతులు జోడించి విన్నపం చేసిన నేరడుగోమ్ము ఎస్సై నాగేంద్రబాబు



**దేవరకొండ: నేరడుగోమ్ము: సెప్టెంబర్ 18 (సాక్ష్యం)** నేరడు గొమ్ము మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థుల ఉద్దేశించి నేరడుగమ్ము ఎస్సై కే నాగేంద్రబాబు మాట్లాడుతూ. ఇప్పుడున్న విద్యార్థులను చూస్తుంటే బాధగా ఉంది అని ఆవేదన తెలియజేశారు. విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే పాఠశాలలో విద్యార్థుల హెయిర్ స్టైల్ వారి నడవడికపై ఎన్నిసార్లు హెచ్చరించిన వారు ప్రవర్తనలో మాకు రావడం లేదు ఉపాధ్యాయులు చూస్తూ ఏం చేయలేని నిస్సాయ స్థితిలో ఉంటున్నారు. తల్లిదండ్రులకు తమ పిల్లలపై శ్రద్ధ నియంత్రణ లేకపోతే ఇలానే తయారవుతారు క్రమశిక్షణ మాటలతో రాదు కొద్దిపాటి దండన భయభక్తులు ఉంటేనే వస్తుంది. పిల్లలకి బడిలో భయం లేదు ఇంట్లో భయం లేదు అందుచేతనే సమాజం ఈరోజు భయభ్రాంతులకు గురవుతున్నది వాళ్ళు ఈ రోజుల్లో రౌడీలు తిరుగుతున్నారు. అభం శుభం తెలియని వాళ్ళని పొట్టన పెట్టుకుంటున్నారు ఆ తర్వాత పోలీసు వారి చేతిలో పడి కోర్టులతో శిక్షణ గురవుతున్నారు. గురువు అంటే భయం లేదు సంస్కారం ఎలా వస్తుంది. వాళ్ళ హెయిర్ స్టైల్ లో చినిగిన జీన్స్ గోడల మీద కూర్చొని వచ్చే పోయే వారిని కామెంట్ చేస్తూ వెకిలి చేష్టలు చేస్తూ. బైకులపై చెక్కర్లు కొడుతూ దారిన పోయే వారికి ప్రమాదాలు కలిగిస్తున్నారు. పిల్లలు 15 సంవత్సరాలు రాకుండానే లవ్ అని సిగరెట్లు గంజాయి కి బానిసవుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకి బైక్లు ఇవ్వకుండా వాళ్ళని క్రమశిక్షణలో పెట్టాలని ఆవేదన వెళ్ళ బుచ్చారు.

## తెలంగాణ సాయుధ పోరాటంలో గుత్తా సీతారాంరెడ్డి వీరమరణం పొందారు: సీపీఎం నాయకులు

**చిట్యాల సెప్టెంబర్ 18(సాక్ష్యం)** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో మిలిట్రీ పోలీసుల కాల్పుల్లో గుత్తా సీతారాం రెడ్డి వీర మరణం పొందారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు.చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో బుధవారం రాత్రి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా కా, గుత్తా సీతారాం రెడ్డి చిత్ర పటానికి ఆయన కుమారుడు, మాజీ మంత్రి గుత్తా మోహన్ రెడ్డి తో నగేష్ కలిసి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిపిన మహత్తర పోరాటం లో పదిహేను వందల మంది చనిపోతే, పటేల్ సైన్యం వచ్చిన తరువాత చిన్న వయసులోనే సాయుధ రైతాంగ పోరాట దళ సభ్యుడిగా పని చేస్తూ పోలీసుల కాల్పుల్లో సీతారాం రెడ్డి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ మంత్రి గుత్తా మోహన్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి సీతారాం రెడ్డి గుర్తుగా ప్రతి సంవత్సరం సిపిఎం మండల నాయకులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని అన్నారు. సిపిఎం నాయకులు కోరిన విధంగా తమ సొంత ఖర్చులతో కా,సీతారాం రెడ్డి విగ్రహాన్ని ఉరుమడ్ల లో త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఐతరాజు నర్సింహా, గ్రామ శాఖ కార్యదర్శి బెలిజ మల్లయ్య, మాజీ యం పి టి సి మెంబర్ పోలగోని స్వామి, సీతారాం రెడ్డి మనుమరాళ్ళ డాక్టర్ భరినితి, డాక్టర్ ప్రణతి, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాకాల దినేష్,కురుపటి లింగయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మా గాంధీ యూనివర్సిటీ
## కబడ్డీ జట్టుకు ఏడుగురు విద్యార్థుల ఎంపిక



**కోదాడ సెప్టెంబర్ 18 (సాక్ష్యం)** కోదాడ పట్టణంలోని కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల కు చెందిన ఏడుగురు విద్యార్థులు మహాత్మా గాంధీ యూనివర్సిటీ కబడ్డీ జట్టుకు ఎంపికయ్యారు. ఈనెల 17 న మంగళవారం యూనివర్సిటీ కబడ్డీ జట్టు ఎంపిక యూనివ ర్సిటీ లో నిర్వహించారు. అందులో భాగంగా కళాశాలకు చెందిన .కే. అజిత్ . నవీన్ డి. అనిల్ ఎం గురుమూర్తి ఎం మహేష్ బాబు ఎం నాగరాజు తో పాటు యూనివర్సిటీ మహిళా కబడ్డీ జట్టు కు జి. శ్రీజా లు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు అక్టోబర్ 4 నుండి కర్ణాటక రాష్ట్రంలోని బెహల్గాం లో గల రాణి చందమ్మ యూనివర్సిటీ లో జరిగే సౌత్ జోన్ యూనివర్సిటీ కబడ్డీ పోటీలలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ జట్టు తరఫున కబడ్డీ టీం లో పాల్గొంటారు. గురువారం కళాశాలలో యూ నివర్సిటీ జట్టుకు ఎంపికైన విద్యార్థులను కే ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదస రాణి మేడం అభినందించి మెడల్స్ తో సత్కరించి సౌత్ జోన్ పోటీలో మంచి ప్రతిభ ప్రదర్శించి బహుమతులతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పిడి పి ఫ్రాన్సిస్, వైస్ ప్రిన్సిపాల్ చందా అప్పారావు, కబడ్డీ కోచ్ నామా నరసింహారావు, అధ్యాపకులు డాక్టర్ సైదిరెడ్డి, ఎస్. ఎమ్. రఫీ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్లో ఉన్న ఫీజు
## రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి
### – ఎమ్మెస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ధర్నా



**కోదాడ సెప్టెంబర్ 18 (సాక్ష్యం)** పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి అని ఎమ్మెస్ ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఫీజు రియంబర్మెంట్ ను విడుదల చేయని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టి సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామన్నారు. ముందుగా ఖమ్మం క్రాస్ రోడ్ నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలను విరివిగా నాటాలి
### – మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి



**చౌటుప్పల్ సెప్టెంబర్ 18 (సాక్ష్యం)** పార్కుల్లో ఆహ్లాదకరమైన వాతావరణం మరింత తలపించేలా మొక్కలను విరివిగా నాటాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని పైలాన్ పార్కును ఆయన సందర్శించారు. పార్కులో ఉన్న ఓపెన్ జిమ్ పరికరాలను పరిశీలించారు. పిచ్చి మొక్కలను తొలగించి పార్కును పరిశుభ్రంగా ఉంచాలని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఊర చెరువును సందర్శించి అక్కడ పూల మొక్కలను నాటించారు. అంతేకాకుండా వెంకటరమణ కాలనీలో డ్రైనేజీ, రోడ్డు పనులను చేపట్టేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. తద్వారా అంటు వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, ఈఈ రేణుకుమార్, వార్డ్ ఆఫీసర్లు కుమార్, రాఘవ, కాలనీవాసులు నందగిరి పరమేష్, స్వామి, మహేష్, జానీమియా పాల్గొన్నారు.



## క్రీడా పోటీలను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ: సెప్టెంబర్ 18 (సాక్ష్యం)** దేవరకొండ పట్టణంలోని జెడ్ పి హెచ్ ఎస్ బాలుర పాఠశాలలో 69వ (ఎస్ జి ఎఫ్)స్కూల్ గేమ్ ఫెడరేషన్ దేవరకొండ నియోజక వర్గ స్థాయి అండర్ 14%డ%17 బాల, బాలికల క్రీడల పోటీలను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:- విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని సానుకూల దృక్పథంతో స్వీకరించాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రంలో నిర్వహించే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. దేవరకొండ క్రీడల అభివృద్ధి కోసం చర్యలు చేపడతామని వెల్లడించారు. దేవరకొండ నియోజక వర్గంలో ప్రతి మండలాల్లో ఒక్క మినీ స్టేడియాల నిర్మాణంపై యోచిస్తున్నట్లు తెలిపారు. దేవరకొండ పట్టణంలోని జూనియర్ కళాశాలలో మినీ స్టేడియం నిర్మాణం కొరకు 2కోట్ల రూపాయలు మంజూరు అయింది , త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతాం. ఇండియన్ నేవి ఎయిర్ ఫోర్స్ లో లెఫ్టినెంట్ పైలట్ లో ఎంపికైన ముదిగొండ గ్రామానికి చెందిన అరవింద్ చౌహాన్ ని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపడం జరిగింది. అదే విధంగా దేవరకొండ పట్టణంలోని ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా మేదర సంఘం వారికి శుభాకాంక్షలు తెలిపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పట్టణ ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో నాపై వస్తున్న పుకార్లను నమ్మవద్దు
### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చిట్యాల సెప్టెంబర్ 18(సాక్ష్యం)బీ** సోషల్ మీడియాలో తనపై వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గుంటూరులో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వెళుతూ వెలిమినేడి వద్ద ఆర్గానిక్ హోటల్ లో కార్యకర్తలతో కలిసి భోజనం చేసి విలేకరులతో మాట్లాడుతూ సోనియాగాంధీ రాహుల్ గాంధీ అంటే అభిమానం మా కుటుంబమే నేపథ్యమే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు అలాంటిది కొంతమంది గిట్టని వారు నా ప్రతిష్ట దిగజార్చడానికి తప్పుడు వార్తలు సృష్టిస్తున్నారు. తెలంగాణ సమాజం దయచేసి నా మీద వస్తున్న పుకార్లను నమ్మవదు అని తెలిపారు.త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ కొంతమంది అనుకూలంగా మార్చుకున్నారని అనుమానాలు ఉన్నాయి భూ నిర్వాసితుల విషయంలో తగిన పరిహారం ఇచ్చి న్యాయం చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం.నేను గుంటూరులో మా మిత్రుడు మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్యక్రమానికి హాజరవ్వడానికి వెళితే ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలవడానికి వెళుతున్నాడని పుకార్లు సృష్టిస్తున్నారు నేను మా మునుగోడు నియోజకవర్గ నాయకులు కలిసి గుంటూరులో ప్రైవేట్ కార్యక్రమం పాల్గొని తర్వాత విజయవాడ అమ్మవారిని దర్శనం చేసుకోవడానికి వెళుతున్నామని తెలిపారు. నా రాజకీయ భవిష్యత్తు గురించి నేను మీడియా సమావేశం పెట్టి చెబుతాను అప్పటివరకు ఈ దుష్ప్రచారాలను నమ్మవద్దని తెలంగాణ సమాజాన్ని కోరారు. ఆయన వెంట చిట్యాల, చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్లు కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వెన్ రెడ్డి రాజు,గుడిపాటి లక్ష్మీనరసింహ, బొంతల అంజిరెడ్డి,పిశాటి భీష్మారెడ్డి,నాగంపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### సాయిబాబా మందిరంలో
## విశేష పూజలు, అన్నదానం
### ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు



**కోదాడ సెప్టెంబర్ 18 (సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలోని షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అర్చకుడు సాయి శర్మ, కె గురవయ్య, జి గురవయ్య, సత్యనారాయణ, సూర్యనారాయణ, ఎం రాముడు, భక్తులు పాల్గొన్నారు

### అల్వాల్‌లో యుఎస్ఎఫ్ఐ
## జిల్లా ప్రథమ మహా సభలు

**అల్వాల్ సర్కిల్ సెప్టెంబర్ 18 (సాక్ష్యం న్యూస్)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ లో భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ప్రథమ మహా సభను ఘనంగా నిర్వహించారు. 400 మంది విద్యార్థుల తో భారీ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ ను నిర్వహించారు. ఈ సభ ను యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చంద్రకాంత్ అధ్యక్షత వహించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా యుఎస్ఎఫ్ఐ జాతీయ సలహాదారులు మాడిశెట్టి అరుణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవారు విద్యకు దూరం కావడానికి పేద తల్లిదండ్రులు తమ విద్యార్థులను చదివించే పరిస్థితి లేకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా ఈ సంవత్సరం నుండి నేరుగా విద్యార్థుల అకౌంట్ లోనే రియంబర్స్, స్కాలర్షిప్ విడుదల చేస్తామండడంతో యాజమాన్యాలు నేరుగా విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసుకునే దుస్థితి ఏర్పడుతుంది . ఇలాంటి తరుణంలో జేబులో డబ్బులు ఉంటేనే చదువు లేదంటే కూలి పనులు చేసుకోవాల్సింది అన్నట్టు రాష్ట్ర ప్రభుత్వం వైఖరి కనిపిస్తుంది అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8156 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయి , కానీ 600 కోట్లు మాత్రమే విడుదల చేస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. విద్యారంగాన్ని సమూలంగా మార్పులు చేయాలనే ఆలోచన శాస్త్రీయ పద్ధతులు లేకపోతే ప్రభుత్వాలను తరిమి కొడతామని హెచ్చరించారు. నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే పరిస్థితి కనపడట్లేదు గతంలో మాదిరిగా సాధారణ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గా నడిపిస్తే అందులో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు కట్టే భారం తగ్గుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్, జిల్లా కార్యదర్శి వెంకటేష్, నాయకులు ఖుషి, నవదీప్, భాను, ధర్మాబాయి తదితరులు పాల్గొన్నారు.

## జై మెదరన్న పాట ఆవిష్కరణ

**వరంగల్ సెప్టెంబర్ 18 ( సాక్ష్యం న్యూస్ ) :** ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా మేదరి మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో, వరంగల్ పోచమ్మ మైదాన్ చౌరస్తా లో జరిగిన వేడుకల్లో



తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి,రచయిత, గాయకుడు మన్న కుమారస్వామి రచించి, పాడిన పాట....జై మెదరన్న జై జై మెదరన్న..పాటను బిజెపీ నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు చేతుల మీదుగా మొదటి పాటను వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేతులమీదుగా రెండవ పాటను ప్రజా సమర్పణ చేశారు. ఈసందర్భంగా పాటల సంగీత, సమర్పణలో,నిర్మాణంలో సహకరించిన దండుగుడుం ఉపేందర్ కీ ప్రతాపగిరి ప్రసాద్, దీకొండ సర్జు మోహన్, చందా రాజేందర్, కూచనపల్లి మహేందర్ ,వరంగల్ జిల్లా మేదరి మహేంద్ర సంఘం కార్యవర్గానికి మేదరి బంధువులకు కుమారస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## చెట్లను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం





**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల వనమహోత్సవములో భాగంగా సంగారెడ్డి ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపాలిటీ వారి సహకారంతో ఏక్ పేడ్ మాకే నామ్ ఫర్ లో భాగంగా చెట్లను నాటడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. చెట్లు పర్యావరణాన్ని పరిరక్షించి జీవరాశి మనుగడకు తోడ్పడతాయని, చెట్లను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపినారు. కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏక్ పేడ్ మాకే నామ్ ఫర్ అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ దేశములో అడవుల శాతాన్ని 33 శాతానికి పెంచడానికి కృషి చేస్తున్నదని, అందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వము హరితహారం, వనమోహత్సవమనే కార్యక్రమాల ద్వారా చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తున్నదని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క చెట్టు అయినా నాటి దానిని కాపాడాలని, అప్పుడే పర్యావరణంలో సమతుల్యత ఏర్పడి జీవరాశి మనగడకు ఎటువంటి ప్రమాదం వాటిల్లదని తెలిపినారు. చెట్లు ప్రమాదకరమైన విషవాయులను పీల్చుకొని, జీవరాశికి కావలసిన ఆక్సిజన్ ను వదులుతాయని, అటువంటి చెట్లను నాటి పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ వాణి, డాక్టర్ జోష్ణ ఐ క్యు ఏసి కన్వీనర్ డాక్టర్ మల్లిక అధ్యాపకులు దేవేందర్ అరుణ్ కుమార్ ఇతర అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. 240 చెట్లను నాటడం జరిగిందని తెలిపినారు.

## దూద్ బావి వద్ద కూలిపోయిన గోడకు మరమ్మతులు పనులు చేయించిన దేవుడు కుమార్



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 18 (సాక్ష్యం)** ఇటీవల భారీగా కురుస్తున్న వర్షాలకు మెట్టుగూడ డివిజన్ పరిధిలోని దూద్ బావి బస్తీలో పలు జిహెచ్ఎంసి ప్రహరీ గోడలు, పార్కు గోడలు, మ్యాన్ హోళ్లు కూలిపోయాయి. మెట్టుగూడ నుంచి దూద్ బావి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయమై రాకపోకలకు తీవ్ర అసౌకర్యానికి ప్రజలు గురవుతున్నారు. ఈ క్రమంలో గురువారం బిజెపి సీనియర్ నాయకులు దేవుడు కుమార్ తన సొంత ఖర్చులతో దూద్ బావి వద్ద మరమత్తు పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు గుంతల మాయమైన రోడ్లను జిహెచ్ఎంసి చొరవ తీసుకొని మరమ్మతు చేయించాలని కోరారు. దూద్ బావి వద్ద వర్షపు నీరు డ్రైనేజీ నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థ ఉండడంతో గతంలో ఓ మహిళ మృతి చెందారని ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కరెంటు స్తంభాలు తుప్పు పట్టి శిథిలావస్థకు చేరుకున్నాయని వాటి స్థానంలో సిమెంటు విద్యుత్తు పోళ్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పాలనలో పండగ పూట పస్తులుండలా
### – పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి
### – సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివ్వంపేట మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు పెండింగ్ లో ఉన్న రెండు నెలల వేతనాలు చెల్లించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ, మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు మండల వ్యాప్తంగా వందమందికి పైగా గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారని వీరిలో అత్యధికులు ఎస్సీ ఎస్టీ, బీసీ వారే ఉన్నారు అనిఅన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన పండుగ దసరా అని వేతనాలు పెండింగ్లో ఉండడం వలన దసరాను జరుపుకోలేని పరిస్థితిలో గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నారని. రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప కనీసం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించలేని పరిస్థితిలో ఉందని ఆయన అన్నారు. గొప్పలు చెప్పుకోవడం కాదు అన్ని ఆచరణలో కార్మికుల జీతాలు ఇతర సమస్యలు పరిష్కరించడంలో ఉండాలని ఆయన అన్నారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల రెండు నెలల వేతనాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేకసార్లు అధికారుల ద్వారా ప్రభుత్వానికి వేతనాల విషయాన్ని తెలియజేయడం జరిగిందని అయినా దున్నపోతు మీద వర్షం పడినట్లుగా ప్రభుత్వం వ్యవహారం ఉందని ఆయన అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో అన్ని గ్రామాలలో విధులను బహిష్కరిస్తామని ఆయన హెచ్చరించారు. ధర్నానంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల కార్యదర్శి శంకర్, బాలకృష్ణ, స్వామి, బిక్షపతి, నర్సింలు, పద్మ, శ్రీకాంత్, ఆగమయ్య, కిష్టయ్య మరియు మండలంలోని వివిధ గ్రామాల పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షహోదా కాదు..సభకు వచ్చి మాట్లాడు

### సభకు రాకుండా హోదా కావానడం సిగ్గుచేటు
### ఇలాంటి వారి గూబ పగులగొట్టాలన్న అచ్చన్న

అమరావతి,సెప్టెంబర్18(సాక్ష్యం): మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ ప్రతిపక్ష హోదా అడగడం పట్ల మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... ప్రతిపక్ష హోదా అడుగుతున్న జగన్ చెంప పగలగొట్టాలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 11 సీట్లు- వచ్చిన పార్టీ నేతలు ప్రతిపక్ష హోదా అడుగుతుంటే గూబ పగలగొట్టాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడిపోయిన నాయకుడు అసెంబ్లీలోకి వచ్చి కూర్చుంటే ఎంత తప్పో ... జగన్ ప్రతిపక్ష హోదా అడగటం కూడా అంతే తప్పు అని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేల అనర్హత వేటుపై అసెంబ్లీలో చర్చించి స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని.. అది స్పీకర్ పరిధిలోని అంశమని వెల్లడించారు. జగన్ ప్రతిపక్ష హోదా అడగటం మానేసి అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలి అంటూ అచ్చెన్నాయుడు హితవుపలికారు. వైసీపీ నేతలపై శాసనమండలి చీఫ్ విప్ పంచమర్తి అనురాధ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్, వైసీపీ నేతలు బావిలో దూకాలంటూ మండిపడ్డారు. పోలవరం కట్టనందుకు జగన్ బావిలో దూకాలన్నారు. శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు పిచ్చి పిచ్చి ప్రశ్నలు అడిగి సమాధానం వినకుండా సభ నుంచి పారిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. వార్డు మెంబర్‌గా కూడా గెలవని సజ్జల కూటమిపై విమర్శలు చేస్తున్నారన్నారు. వైసీపీ నేతలు బయట ఉండి పిచ్చిపిచ్చి విమర్శలు చేస్తే సహించమని.. సభకు వచ్చి మాట్లాడాలని అనూరాధ హితవు పలికారు.

## ప్రతిపక్ష హోదా కోసం పట్టుబట్టమేంటి

### ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక అసెంబ్లీకి రావాల్సిందే
### జగన్, కెసిఆర్‌ల తీరుపై మండిపడ్డ నారాయణ

విజయవాడ,సెప్టెంబర్18(సాక్ష్యం): తెలుగు రాష్ట్రాల్లో మాజీ ముఖ్యమంత్రులు అసెంబ్లీకి రాకపోవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి ఇరు రాష్ట్రాల మాజీ సీఎంలు అసెంబ్లీకి ముఖం చూపించిన దాఖలాలే లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన.. ప్రజా సమస్యల తరఫున వారు మాట్లాడక పోవడంతో.. నియోజకవర్గ ప్రజల్లో నుంచి అసంతృప్తి వ్యక్తం అవుతుంది. అయితే.. ఏపీలో మాజీ సీఎం జగన్ తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతానంటూ.. భీష్మించుకుని కూర్చున్న సంగతి తెలిసిందే. రాజ్యాంగంలో ప్రతిపక్ష హోదాకు ఉన్న నియమ నిబంధనల ప్రకారం జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇచ్చేది లేదని కూటమి ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. మరోవైపు తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ తన అనారోగ్య సమస్యల వల్ల అసెంబ్లీ సమావేశాలకు రాలేకపోతున్నానని.. కాలం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల మాజీ సీఎంలపై సీపీఐ నేత నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో పోటీ- చేసి ఎమ్మెల్యేలుగా గెలిచిన మాజీ సీఎం జగన్ రెడ్డి, తెలంగాణ మాజీ సీఎం చంద్రశేఖర్ రావులు అసెంబ్లీకి రావాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీకీ రాకపోవడం అంటే.. మీకు ఓటు- వేసిన ప్రజానీకాన్ని మోసం చేయటడమే అని మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇవ్వలంటే కొన్ని లెక్కలు వుంటాయని.. అవేవి తెలియకుండా జగన్ మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచి అధికారం వస్తే అసెంబ్లీకి వస్తారు.. లేకపోతే ముఖం చాటేస్తారా అని నిలదీశారు. అధికారం ఉన్నా లేకపోయినా అసెంబ్లీకి రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలుగా గెలిచి అసెంబ్లీకి రాకపోవటం అంటే.. పెళ్లి చేసుకుని కాపురానికి రాకపోవటమే అని నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## వైకాపా హయాంలో భారీ లిక్కర్ స్కామ్

### సిట్ విచారణ జరుగుతోంది
### త్వరలోనే వాస్తవాలు ప్రజల ముందుకు
### పారదర్శకంగా లిక్కర్ పాలసీ అమలు
### మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

అమరావతి,సెప్టెంబర్18(సాక్ష్యం): వైకాపా ప్రభుత్వంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారన్నారు. ఇందులో వందలకోట్లు దుర్వినియోగం జరిగిందని అన్నారు. బెల్టుషాపులు, నకిలీ మద్యం అమ్మకాలపై శాసన మండలిలో చర్చ సందర్భంగా వైకాపా ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, శివరామిరెడ్డి అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. మద్యం విషయంలో అంతా మంచి జరిగిందని వైకాపా చెప్పడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. మద్యం కుంభకోణంపై సిట్ విచారణ జరుగుతోంది.. త్వరలో వాస్తవాలు బయటకు వస్తాయని మంత్రి అన్నారు. మద్యం దుకాణదారులు తప్పు చేస్తే జరిమానా, రెండోసారి తప్పు చేస్తే లైసెన్స్ సస్పెండ్ చేస్తున్నాం. సరఫరా పర్యవేక్షణకు పటిష్ఠ వ్యవస్థను ఏర్పాటు- చేసి అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో లిక్కర్ పాలసీని చాలా పారదర్శకంగా అమలు చేస్తున్నాం. మనం అమలు చేసే పాలసీని పక్క రాష్ట్రాలు కూడా అధ్యయనం చేస్తున్నాయి. మద్యాన్ని ఆదాయ వనరుగా ప్రభుత్వం ఎప్పుడూ చూడలేదు. నాసిరకం మద్యం అమ్మినవారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో లిక్కర్ వల్ల చనిపోయినట్లుగా ఎక్కడా కేసు నమోదు కాలేదని కొల్లు రవీంద్ర తెలిపారు.

## మార్షల్స్ తీరు సరికాదు

### హడావిడి వ్యవహారాలపై లోకేశ్ ఆగ్రహం

అమరావతి,సెప్టెంబర్18(సాక్ష్యం): ఏపీ అసెంబ్లీ లాబీల్లో మార్షల్స్ అతిప్రవర్తనపై ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చాంబర్ నుంచి మంత్రి లోకేష్ బయటకు వస్తున్న సమయంలో.. లాబీల్లో ఇతరులను తప్పుకోండి అంటూ మార్షల్స్ హడావుడి చేశారు. సభ్యుల వ్యవహారాల్లో మీకేం పని అంటూ మంత్రి లోకేష్ ప్రశ్నించారు. ఇంకా తాడేపల్లి ప్యాలెస్ పాలనలో ఉన్నామనుకుంటు న్నారా అంటూ చురకలు అంటించారు. బయటి వ్యక్తులు లోపలకు రాకుండా చూసుకోవాలి కానీ.. ఎమ్మెల్యేల వ్యవహారంలో జోక్యం చేసుకోవద్దని మార్షల్స్‌కు లోకేష్ హితవు పలికారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ఏపీ అసెంబ్లీ, పది గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీకి వచ్చే ముందు వెంకటపాలెంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు, టీ-డీపీ ఎమ్మెల్యేలు నివాళులు అర్పించారు. కార్మిక, పరిశ్రమలు, మోటార్ వాహనాలు, ఎస్టీలకు సంబంధించి అసెంబ్లీలో 8 చట్ట సవరణ బిల్లులు ప్రవేశపెట్టనుంది ఏపీ ప్రభుత్వం. అసెంబ్లీలో చర్చించేందుకు 22 అంశాలను సిద్ధం చేసింది ఏపీ ప్రభుత్వం.

## విమాన రెక్కల్లో ఇరుక్కుపోయిన పక్షి

విశాఖపట్నం,సెప్టెంబర్18(సాక్ష్యం): ఈ మధ్యకాలంలో పలు విమానాలు పెను ప్రమాదాల నుంచి తృటిలో తప్పించుకుంటున్నాయి. తాజాగా ఎయిరిండియాకు చెందిన ఎక్స్‌ప్రెస్ విమానం పెను ప్రమాదం నుంచి తప్పించుకుంది. విశాఖ నుంచి మధ్యాహ్నం 2.20 గంటలకు విమానం హైదరాబాద్‌కు బయలు దేరింది. టేకాఫ్ అయిన కొంత సమయానికే విమాన రెక్కలలో ఓ పక్షి ఇరుక్కుపోయింది. పక్షి ఇరుక్కోవడంతో విమాన ఇంజిన్ ఫ్యాన్ రెక్కలు దెబ్బ తిన్నాయి. ఇది గమనించిన పైలట్ చాకచక్యంగా విమానాన్ని వెనక్కి తీసుకొచ్చి ల్యాండ్ చేశారు. దీంతో విమానం పెను ప్రమాదం తప్పింది. ఘటన జరిగిన సమయంలో విమానంలో మొత్తం 103 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికులకు ఎయిరిండియా యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి గమ్యస్థానానికి చేరుస్తుంది.

# జిఎస్టీ సంస్కరణలు స్వాగతీస్తూ అసెంబ్లీ తీర్మానం

**జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలకు ఎంతోమేలు**

**140 కోట్ల మందికి మేలు జరుగుతుంది**

**ఇలాంటి సాహసం కేవలం మోడీకే సాధ్యం**

**అసెంబ్లీలో సిఎం చంద్రబాబునాయుడు**



అమరావతి,సెప్టెంబర్18(సాక్ష్యం): జీఎస్టీ 2.0 సంస్కరణలను స్వాగతిస్తూ ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఇది పేదలకు పెద్ద ఊరట కలిగించే అంశంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలో తొలిసారిగా జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభ తీర్మానం చేసిందని తెలిపారు. జీఎస్టీ 2.0 కొత్త శ్లాబుల వల్ల జరిగే ప్రయోజనాల గురించి శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు. గతంలో డబ్బులు లేనప్పుడు ట్యాక్స్ వేసేవారని.. దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ, సవరణలను అమలు చేయడానికి తాను ముందు ఉంటానని ఉద్ఘాటించారు. ఎవరైతే సంపద సృష్టించలేరో వారికి సంక్షేమం ఇచ్చే అర్హత లేదని చమత్కరించారు. జీఎస్టీ స్లాబ్‌లలో మార్పు వస్తే ఇబ్బందులు వస్తాయని.. ఆదాయం తగ్గుతుందని ఆర్థిక శాఖ అధికారులు తనకు మొదట చెప్పారని గుర్తుచేశారు. అయితే వారితో దేశమే తొలి ప్రాధానమ్యని .. దాని తర్వాతే ఆదాయమని తాను చెప్పానని అన్నారు. ముందు ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆదేశించినట్లు- చెప్పారు. ఐదు టైర్ల స్లాబ్‌ల నుంచి 2 స్లాబ్‌లకు జీఎస్టీని మార్చడం వల్ల 140 కోట్ల మందికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈసారి అన్ని పండుగలు ఘనంగా చేసుకునే అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు. గతంలో సంక్రాంతికి కానుక ఇచ్చామని... ఈరోజు జీఎస్టీ సవరణలతో 12 శాతంలో ఉన్న వారు సున్నా శాతం జీఎస్టీ కిందకు వచ్చేస్తారని తెలిపారు. కొంతమందే ఇలాంటి జీఎస్టీ సవరణలు చేయగలుగుతారని... అలాంటి వారిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుంటారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 11 సంవత్సరాల్లో ప్రధాని మోదీ నిర్ణయాలు చూస్తే ట్యాక్స్ పేయర్స్ 130 శాతం మంది పెరిగారని వివరించారు. జీఎస్టీ బిల్లులు 207 శాతం పెరిగాయని... ఈరోజు రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం జీఎస్టీ ద్వారా వస్తోందని వెల్లడించారు.

అన్ని రాష్ట్రప్రభుత్వాలకు జీఎస్టీ 2.0 సవరణలను వివరించిన తర్వాతనే ఆమోదించారని తెలిపారు. ఇంకా కొంచెం కష్టపడితే డబుల్ డిజిట్స్ సాధించే ఏ-కై-క దేశం భారతదేశమే అవుతుందని నొక్కిచెప్పారు సీఎం చంద్రబాబు. జీఎస్టీ వల్ల రూ.2లక్షల కోట్లు- జనరేట్ అవుతుందని వివరించారు. ఎంత ఇన్సెంటివ్స్ ఇస్తున్నామో అంత ప్రభావం జీఎస్టీ 2.0 సవరణల ఒక్క నిర్ణయం వల్ల వస్తుందని అన్నారు. ట్యాక్స్ , ఉద్యోగాలు, ఆదాయం ఇలా ఒకదానికి ఒకటి ఆధారపడి ఉండి ఆర్థిక వ్యవస్థకు బూస్ట్‌గా తయారు అవుతాయని చెప్పుకొచ్చారు. ఈ బెనిఫిట్‌ను డబుల్ ఇంజన్ సర్కార్ ఎలా ఉపయోగపడుతుందో ప్రజలకు చెప్పాలని సూచించారు. నిత్యావసరాలు చాలా వరకూ బెనిఫిట్ లభిస్తుందని పేర్కొన్నారు. కార్లు, ఏసీలు, ఫ్రిడ్జ్‌లు 28 నుంచి 18శాతం జీఎస్టీ తగ్గుతుందని.. దీంతో మధ్యతరగతి వారు కూడా ఏసీలు వినియోగించడానికి ముందుకు వస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# జిఎస్టీ సంస్కరణలకు ఎపి తొలిమద్దతు

### ప్రజలకు మేలు కలిగించాలన్నదే లక్ష్యం
### సంస్కరణలతో ప్రజల ఆదాయం మెరుగవుతుంది
### శాసనసభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి,సెప్టెంబర్18(సాక్ష్యం): రాష్ట్ర ఆదాయాలకు ఇబ్బందిగా ఉన్నా జీఎస్టీ చారిత్రాత్మక సంస్కరణలకు మద్దతు తెలిపిన తొలి రాష్ట్రం ఏపీనే అని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. జీఎస్టీ పన్నుల నూతన విధానం ద్వారా ప్రజలకు మేలు చేసే విధానం మంచిదని.. దీనివల్ల దేశం స్థిరమైన వృద్ధి పెరుగుతోందని చెప్పుకొచ్చారు.జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభలో డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ తీర్మానం చేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జీఎస్టీ సంస్కరణలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటనను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. జీఎస్టీ మండలి 56వ సమావేశంలో జీఎస్టీ సంస్కరణలను కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్ ఆమోదించారని గుర్తుచేశారు. ఇది ప్రజలు, ఆర్థిక వ్యవస్థకు చాలా లాభదాయకని నొక్కిచెప్పారు. వ్యవసాయ పనిముట్లు-, యంత్రాల రేట్లు తగ్గి ఉత్పత్తి పెరుగుతుందని పేర్కొన్నారు. పాలు, పెరుగుపై పన్ను 5శాతం నుంచి సున్నా శాతానికి అలాగే నిత్యావసరాల ధరలు చాలా వరకూ 18 నుంచి 5శాతానికి తగ్గుతున్నాయని గుర్తుచేశారు. సిమెంట్‌పై పన్నును 28 నుంచి 18కి తగ్గించారని తెలిపారు. అత్యవసర మందులపై జీఎస్టీ పన్ను లేకుండా చేయడం ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సంస్కరణల ద్వారా ప్రజల చేతిలో సంపద పెరిగి వస్తువుల వాడకం పెరుగుతుందని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. జీఎస్టీ విషయంలో



అన్ని వాణిజ్య, వ్యాపార సంఘాలు అంగీకారం తెలిపినందుకు ఏపీ ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు చెబుతున్నట్లు- పేర్కొన్నారు. జిల్లా నుంచి గ్రామస్థాయి వరకూ ఏఏ బెనిఫిట్స్ జీఎస్టీ సంస్కరణల ద్వారా అమలు అవుతాయో తెలియజేయాల్సిన అవసరం కూడా ఉందని నొక్కి చెప్పారు పవన్. పరస్పర అవగాహనతోపాటు- మీడియా వేదిక ద్వారా ప్రజలకు లాభాల గురించి తెలియజేయాలని కోరారు. జీఎస్టీ సంస్కరణలపై ఏపీ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## శాంతియుత వాతావరణంలో దసరా ఉత్సవాలు

### పీస్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పిలుపు

విజయవాడ,సెప్టెంబర్18(సాక్ష్యం): పర్వదినాలు మతసామరస్యానికి ప్రతీకలని.. ఐక్యత, సోదరభావంతో దసరా ఉత్సవాలను విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన శాంతి కమిటీ-సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా శాంతి, సౌభ్రాతృత్వంతో ప్రతి పండగనూ జరుపుకుంటున్నామని.. ఇదే స్ఫూర్తితో దసరా ఉత్సవాల విజయవంతానికి చేయిచేయి కలుపుదామని, జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదామని పేర్కొన్నారు. సోదరభావం, ఐక్యత సుస్థిర ప్రగతికి సోపానాలని.. ఈసారి దసరా ఉత్సవాలకు 15 లక్షల మందికి పైగా భక్తులు వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చేందుకు అవకాశముందని.. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పటిష్ఠ ప్రణాళికతో ఏర్పాట్లు- చేస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ భక్తులకు విజయవాడ పర్యటన మధురానుభూతులను మిగిల్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతి కమిటీ- స్ఫూర్తికి అనుగుణంగా ముందడుగు వేద్దామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తిచేసే వారిపై పటిష్ఠ నిఘా ఉంటు-ందని.. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిభావంతో ప్రతి పండగనూ, ఉత్సవాలను జరుపుకుంటామని.. ఇలాంటి వాతావరణానికి ఇబ్బంది కలిగించాలని ప్రయత్నించే వారిపై డేగ కన్ను ఉంటు-ందని పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రత, పార్కింగ్ సదుపాయాలు, సీసీటీ-వీలు, డ్రోన్లతో నిఘా.. ఇలా ప్రతివిషయంలోనూ ప్రత్యేక జాగ్రత్తలతో చర్యలు తీసుకుంటు-న్నామని వివరించారు. విజయవాడ శాంతియుత వాతావరణానికి ప్రతీక అని.. దసరా ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక భాగస్వాములమవుతామని వివిధ మతాల పెద్దలు పేర్కొన్నారు. తమనుంచి పూర్తి సహాయసహకారాలు ఉంటాయన్నారు. బుడమేరు వరదల సమయంలో ఐక్యతా భావంతో బాధితులకు అండగా నిలిచామని.. ఇలాంటి స్ఫూర్తితోనే మున్ముందుకూడా అడుగులు వేస్తామన్నారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీసీపీ కేజీవీ సరిత, ఎండోమెంట్ ఏసీ ఎన్.షణ్ముగం, డీఎండబ్ల్యూ అబ్దుల్ రబ్బానీ, వివిధ మతాల పెద్దలు తదితరులు హాజరయ్యారు.

# యూరియా కొరతపై వైసిపి వాయిదా తీర్మానం

### మండలిలో చర్చకు పట్టుబట్టిన వైకాపా సభ్యులు

అమరావతి,సెప్టెంబర్18(సాక్ష్యం): ఏపీ శాసనమండలి సమావేశాలు ప్రారంభమైన కొద్ది



సేపటికే వైసీపీ సభ్యుల ఆందోళనతో వాయిదా పడింది. సభ మొదలవగానే యూరియా కొరత, గిట్టుబాటు- ధరలపై వైసీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. అయితే వైసీపీ వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించారు. దీంతో వైసీపీ సభ్యులు సభలో నినాదాలు చేశారు. అయితే యూరియా, గిట్టు-బాటు- ధరలపై సమయం కేటాయించాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. చర్చకు తమ రెడీ అంటూ సమాధానం ఇచ్చారు. ఎవరి ప్రభుత్వంలో ఏం చేశారు అనేది చర్చలో తేలుద్దామంటూ మంత్రి సవాల్ విసిరారు. యూరియా, పంటలకు గిట్టు-బాటు- ధరలపై బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే ఎన్ని గంటలు అయినా చర్చ చేయడానికి ప్రభుత్వం సిద్ధం అని అచ్చెన్న స్పష్టం చేశారు. అయితే మంత్రి సమాధానం చెప్పినప్పటికీ వైసీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేస్తూ చైర్మన్ పోడియం వద్ద ఆందోళనకు దిగారు. యూరియా కొరత సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు. పంటలకు గిట్టు-బాటు- ధరలు లేవంటూ సిగ్గు సిగ్గు చైర్మన్ పోడియం దగ్గర నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు వైసీపీ సభ్యులు. అయితే వైసీపీ ఎమ్మెల్సీలకు టీ-డీపీ ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వసతులు కల్పించక పోవడం సిగ్గు సిగ్గు అంటూ ప్రశ్న అడుగుతూ వ్యాఖ్యానించారు ఎమ్మెల్యే. కాగా.. బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే చర్చించేందుకు తాము సిద్ధం అని మంత్రి చెబుతున్నారని వైసీపీ ఎమ్మెల్సీలకు నచ్చచెప్పేందుకు చైర్మన్ ప్రయత్నించారు. అయినా వైసీపీ సభ్యులు నినాదాలు ఆపని పరిస్థితి. మరోవైపు సభలో వైసీపీ సభ్యుల నినాదాలకు పోటీగా టీడీపీ సభ్యులు కూడా నినాదాలు చేశారు. రైతు ద్రోహి జగన్ అంటూ కావలి గ్రీష్మ నినాదాలు చేశారు. ఈ క్రమంలో సభలో పరిస్థితి గందరగోళంగా మారడంతో మండలి చైర్మన్ సభను పది నిమిషాల పాటు వాయిదా వేశారు.

## శ్రీశైలం మల్లన్న ఆలయ చైర్మన్‌గా రమేష్ నాయుడు

అమరావతి,సెప్టెంబర్18(సాక్ష్యం): రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలకు చైర్మన్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీశైలం మల్లన్న ఆలయ చైర్మన్‌గా రమేష్ నాయుడు, వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా వెంకట్రాజు, కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయ చైర్మన్‌గా సురేంద్రబాబు, శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్‌గా కొ-÷-టటె- సాయిప్రసాద్, విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా రాధాకృష్ణ నియమితులయ్యారు.

# లిక్కర్ స్కామ్ కేసులో సిట్ కస్టడీకి మిథున్ రెడ్డి

### రెండ్రోజులు కస్టడీకి అనుమతించిన ఎసిబి కోర్టు

విజయవాడ,సెప్టెంబర్18(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తోన్న ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.. ఈ కేసులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డిని పోలీస్ కస్టడీకి ఇస్తూ విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.. లిక్కర్ కేసులో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని 5 రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది సిట్.. అయితే, సిట్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఏసీబీ కోర్టు.. మిథున్‌రెడ్డిని రెండు రోజుల పాటు- కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది.. మిథున్ రెడ్డిని రెండు రోజుల పాటు అంటే ఈ నెల 19, 20 తేదీల్లో రెండు రోజులు కస్టడీకి ఇస్తూ ఆదేశాలు ఇచ్చింది.. ప్రస్తుతం రాజమండ్రి జైల్లో ఉన్న మిథున్ రెడ్డిని ఏసీబీ కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 19న ఉదయం 8 గంటలకు కస్టడీలోకి తీసుకోనున్నారు.రెండు రోజుల పాటు- ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కస్టడీకి ఇస్తూ ఆదేశాలు ఇచ్చింది ఏసీబీ కోర్టు.. గతంలో ఎంపీ మిథున్‌రెడ్డిని ప్రశ్నించిన తర్వాతే సిట్ అరెస్ట్ చేసింది.. ప్రస్తుతం ఆయన రాజమండ్రి సెంట్రల్



జైలులో రిమాండ్‌లో ఉండగా..రెండు రోజుల పాటు- మిథున్‌రెడ్డి నుంచి లిక్కర్ స్కాం కేసులో మరిన్ని వివరాలు రాబట్టేందుకు సిద్ధమైంది సిట్ టీ-మ్.. కాగా, ఏపీలో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కాం కేసులో ఏ-4గా ఉన్నారు ఎంపీ మిథున్ రెడ్డి.. భారత ఉప రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా ఓటు- హక్కు వినియోగించుకోవాలంటూ గతంలో మిథున్ రెడ్డి కోర్టును ఆశ్రయించగా.. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది కోర్టు.. ఇక, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- వేసిన అనంతరం సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 5గంటల లోపు రాజమండ్రి సెంట్రల్ జైలులో లొంగిపోవాలంటూ కోర్టు షరతులు విధించగా.. ఆ మేరకు ఆయన కోర్టులో లొంగిపోయిన విషయం విదితమే..

# జాప్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు: జిల్లా కలెక్టర్ పిప్రావీణ్య







**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లాకొండాపూర్ లో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కస్తూరిబా పాఠశాలల తనిఖీ.విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణ అందించాలి. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వ చర్యలు , ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని , రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటించాలనిజిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య అన్నారుగురువారం మండల కేంద్రమైన కొండాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ తరగతి గదులు, రిజిస్టర్లు వంటశాల సామాగ్రి భద్రపరచు గది పరిసరాలను పరిశీలించారుఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను సకసదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల పర్యవేక్షిస్తూ ఆరోగ్య సమస్యలు ఉ న్నట్లయితే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన నిత్యవసర సరుకులు, తాజా కూరగాయలను వినియోగించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచిుంచారు అనంతరం మండలకేంద్రంలోని పి హెచ్ సి ఆరోగ్య కేద్రాన్ని ఇందిరమ్మ గృహ నిర్మాణాలను ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భముగా పి హెచ్ సీ ను కలెక్టర్ తనిఖీ చేసి, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.జనరల్ వార్డ్ ను పరిశీలించారు. ఆస్పత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. వర్షాలు పడుతున్నందున సిజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాలలో జ్వర సర్వే లాంటి కార్యక్రమాలు నిర్వహించడం రీజనల్ వ్యాధులు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కలిగించడం, మురుగునీరు గ్రామాల్లో నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాసిబ్బంది కలెక్టర్ ఆదేశించారు. ఆస్పత్రికిఅవసరమైన రిక్వైర్మెంట్ లు ఏమైనా ఉ న్నాయా అని ప్రశ్నించారు. పి హెచ్ సి కాంపౌండ్ వాల్ కు సంబంధించిన వివరాలు అడిగితెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు బిల్లుల చెల్లింపు లో జప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తూ నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారుగ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు చేయడం జరిగిందిఅందులో ఎన్ని నిర్మాణాలలో ఉన్నాయో, ఎన్ని స్లాబ్ లెవల్ లో ఉన్నాయి , ఎన్ని బేస్మెంట్ లెవల్ ఉ న్నాయ అని ఎంపీడీఓ ని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్ వరకు పూర్తి అయిన వారికి లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని తెలుసుకున్నారు.ఇంకా ఫోటో కాప్చర్ చేయనవి ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే చేయాలని హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు. గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి , అవి ఏ ఏ దశల్లో వున్నాయి అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి, వేణు గోపాల్, తహసిల్దార్ అశోక్,, ఆత్మ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగొండపాలెం విద్యుత్ శాఖకు " లోవోల్టేజీ " ..?

- విద్యుత్తు కోతలకు "ఎర్రగొండపాలెం"లో అంతేలేదా..?
- "ఎర్రగొండపాలెం" విద్యుత్ శాఖలో అవినీతి జలగలు..!
- పెద్ద వాణిజ్య విక్రయాల కాంప్లెక్సుల యాజమాన్యంతో నెలవారిగా..?
- ఇతన్ని అవినీతి సామ్రాజ్యాంలో కొందరు క్షేత్రస్థాయి అధికారులకు వాటాలంటా..?
- ఇతనికి ఉద్యోగంలో స్థానచలనం లేదు..సాయంత్రం అయితే స్థానచలనమే..?

- విద్యుత్తు కోతలకు "ఎర్రగొండపాలెం"లో అంతేలేదా..?
- "ఎర్రగొండపాలెం" విద్యుత్ శాఖలో అవినీతి జలగలు..!
- పెద్ద వాణిజ్య విక్రయాల కాంప్లెక్సుల యాజమాన్యంతో నెలవారిగా..?
- ఇతన్ని అవినీతి సామ్రాజ్యాంలో కొందరు క్షేత్రస్థాయి అధికారులకు వాటాలంటా..?
- ఇతనికి ఉద్యోగంలో స్థానచలనం లేదు..సాయంత్రం అయితే స్థానచలనమే..?




**ఒంగోలు బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిత్యం ఎర్రగొండపాలెం పలు కాలనీల్లో కరెంటు కోతలు,తరచూ అంతరాయాలతో ఇబ్బందులు పడుతున్నాం.మా కాలనీలో లోవోల్టేజీ సమస్య ఉంది.ఇందుకు ప్రత్యేకంగా అదనంగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలి.పలు చోట్ల ఇండ్ల మీదుగా విద్యుత్ లైన్లు ఉండటంతో నిత్యం భయంతో గడపాల్సివస్తున్నది అంటూ వినియోగదారులు వాపోతున్నారు.

**విద్యుత్ శాఖలో " లోవోల్టేజీ " ..?**

పలు ప్రాంతంలో కరెంటు సరఫరా నిలిచిపోయిందని ఫిర్యాదు చేసినా సరిగా స్పందించరని,5-10 నిమిషాల్లో వస్తుందని చెప్పి,గంట గడిస్తేనే కానీ విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కావడం లేదని కొందరు వినియోగదారులు వాపోయారు.ఒక పక్క ప్రభుత్వం విద్యుత్ కోతలు లేవని,24 గంటలు సరఫరా చేస్తున్నామని ప్రకటిస్తుంటే క్షేత్ర స్థాయిలో అందుకు భిన్నంగా ఉన్నదని తరచుగా వినియోగదారులకు,విద్యుత్తు అధికారులకు కొంతమేర మాటలు యుద్ధాలు కూడా జరిగిన సందర్భాలు లేకపోలేదు.ముఖ్యంగా ఇటీవల వర్షా కాలంలో విద్యుత్ అంతరాయాలు బాగా పెరిగాయని,దీనికి ప్రధాన కారణం క్షేత్ర స్థాయిలో విద్యుత్ లైన్ల నిర్వహణ,మరమ్మతులు సరిగా చేయకపోవడం వల్లే జరుగుతున్నదని పేర్కొన్నారు.

అంతేకాకుండా విద్యుత్ సమస్యల పై ఫిర్యాదు చేస్తున్నా,సరిగా స్పందించడం లేదని,రకరకాల కారణాలు చెబుతున్నారే తప్ప..శాశ్వత పరిష్కారం చూపడం లేదని పలువురు వినియోగదారులు సెక్షన్ పరిధిలోని అధికారుల తీరు పై కూడా మండిపడ్డారు. డిమాండుకు సరిపడా కరెంటు ఉన్నప్పుడు లోవోల్టేజీ సమస్యకు అవకాశం ఉండదని,కానీ ఎర్రగొండపాలెం మండల పరిధిలో పలు చోట్ల లోవోల్టేజీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ట్రాన్స్ఫార్మర్ల పై పెరిగిన భారాన్ని గుర్తించి,అక్కడ అదనంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం,దాన్ని సామర్థ్యాన్ని పెంచడమో చేయాల్సి ఉన్నా,ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదు. కొందరు విద్యుత్తు శాఖ అధికారులు లంచాల మత్తుతో నిర్లక్ష్యం వల్లే లోవోల్టేజీ సమస్య తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని పలువురు క్షేత్రస్థాయి అధికారుల ముందు వినియోగదారులు వాపోయారు.

**ఎర్రగొండపాలెం విద్యుత్ శాఖలో ఏళ్ల తరబడి ఇంచార్జ్ విధులెందుకో..?**

విద్యుత్ శాఖలో అధికారులు మామూళ్ల కోసం జలగల్లా మారుతున్నారు.ప్రతి పనికీ రేటు నిర్ణయించి మరీ వసూళ్లు చేస్తున్నారు.రైతుల నుంచి అదనంగా డబ్బులు రాబట్టేందుకు కిందిస్థాయి సిబ్బంది, కాంట్రాక్టర్లను ఉ పయోగిస్తున్నారు.అడిగినంత ఇవ్వకపోతే ఏవో కారణాలు చెప్పి కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిప్పుతున్నారని రైతులు, వినియోగదారులు ఆరోపిస్తున్నారు.మేము ఈ విద్యుత్ శాఖ ఇంచార్జ్ పోస్టులో ఏళ్ల తరబడి ఇలాంటి ప్రభుత్వాలు ఎన్ని మారినప్పటికీ నిరంతరంగా కొనసాగడానికి ప్రతి నెల లక్షల రూపాయలను అధికారులకు..లీడర్లకు..అందరికీ చేతులు తడిపి వచ్చాం..అట్లాంటప్పుడు ఖర్చు చేసిన పైసలు సంపాదించుకోవాలంటే మీరు ఇవ్వాల్సిందే కదా లేకపోతే పనులు చేయను మీ ఇష్టం " ఎర్రగొండపాలెం సర్కిల్లో పనిచేస్తున్న ఓ విద్యుత్ అధికారి కాంట్రాక్టర్తో మాట్లాడిన మాటలు చూస్తే విద్యుత్ శాఖలో జరుగుతున్న అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు..!

**నచ్చినవారికి మాత్రమే కాంట్రాక్ట్ పనులు అప్పగింత..?**

ఎర్రగొండపాలెం సర్కిల్ ఆఫీస్లో పనిచేస్తున్న ఓ విద్యుత్ అధికారి తనకు నచ్చిన ఇద్దరు కాంట్రాక్టర్లకు పెద్దపీట వేస్తూ కాంట్రాక్టు పనులు అప్పగిస్తున్నారని తెలుస్తోంది.నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత మార్చి వరకు కేవలం ఇద్దరు విద్యుత్ కాంట్రాక్టర్లకు మాత్రమే సుమారు రూ.1 కోటి రూపాయాలకు పైగా పనులు అప్పగించినట్లు సమాచారం.అవి కూడా బహిరంగ టెండర్ తో సంబంధం లేకుండా కేటాయించినట్లు విశ్వసనీయ సమాచారం.ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ క్షేత్రస్థాయి అధికారులు తక్షణమే ఎర్రగొండపాలెం మండలానికి విద్యుత్ శాఖకు సంబంధించి రెగ్యులర్ అధికారుల నియమకాలను చేపట్టాల్సిందిగా విద్యుత్తు వినియోగదారులు మండిపడుతున్నారు.

## ప్రధాని నరేంద్ర మోది జన్మదినోత్సవం సందర్భంగా అడ్డగుట్టలో స్వచ్ఛభారత్ పేరుతో రోడ్లను శుభ్రం చేసిన బిజెపి శ్రేణులు




**సికింద్రాబాద్, సెప్టెంబర్ 18 (సాక్ష్యం )...** నరేంద్ర మోడీ 75 సంవత్సరాల జన్మదిన పురస్కరించుకొని దేశవ్యాప్తంగా 15 రోజులు సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం లో అడ్డగుట్ట డివిజన్ డివిజన్ బిజెపి అధ్యక్షురాలు సౌజన్య ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆకుల సంపత్,జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు కుమారస్వామి, స్వచ్ఛభారత్ కార్యక్రమం ఇంచార్జి నాగభూషణం రెడ్డి, కన్నాభిరామ్, వీరేశం, కలఅక్క, శ్రీధర్, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓయూలో మాదిగలకు మెగా సన్మానం పోస్టర్ ఆవిష్కరణ

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 18 (సాక్ష్యం)** సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ 2వ వార్షికోత్సవం సందర్భంగా మాదిగలకు - మెగా సన్మానం కార్యక్ర%శీ% పోస్టర్ఘు ని ఆర్ట్స్ కాలేజ్ ఆవరణ లో విద్యార్థి నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ టి ఎస్ ఎ వ్యవస్థక అధ్యక్షుడు తాళ్ళ అజయ్ మాట్లాడుతూ 30 సంవత్సరాల పోరాట ఫలిత ఎస్సీ వర్గీకరణ "సామాజిక న్యాయ సాధకులైన" మాదిగలకు సన్మానలి కార్యక్రమాన్ని ఎర్పాటు చేశామని మాదిగల సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక రంగాల భవిష్యత్ దశ - దిశ ను నిర్ణయించే విధంగా సదస్సు నిర్వహిస్తామన్నారు.మట్టి పాదాలు గా కదిలి, జ్ఞాన గొంతుకలై నిలిచి,హక్కుల యుద్ధం చేసి,ప్రజాస్వామ్య(మాదిగ)తత్వాన్ని ప్రపంచానికి చాటడం లో ఎందరో త్యాగశీలులైన మాదిగ ముద్దు బిడ్డల ఎత్తిన పిడికిలిని ముద్దాడే సన్మాన అవకాశం ఉస్మానియా గడ్డ కు ఇవ్వాలని ఉస్మానియా విద్యార్థులుగా ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ వాదాన్ని నిలబెట్టడానికి వివక్షకు వ్యతిరేకంగా మాదిగ గా పేరు చెప్పుకొని ఆత్మగౌరవాన్ని చాటిన మాదిగ బిడ్డలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సందీప్,శ్రీకాంత్, క్రాంతి,శ్రీశైలం,సతీష్,అంజి, చంద్ర అనిల్ గోపి,గోపాల్ ,మహేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.



## డిబిఎస్ఏ ఆధ్వర్యంలో ఓయూలో ఘనంగా పెరియార్ 146వ జయంతి వేడుకలు

### - పెరియార్ పోరాట స్ఫూర్తిని కోనసాగించాలి: ప్రొకంచ ఐలయ్య




ఖ**సికింద్రాబాద్, సెప్టెంబర్ 18 (సాక్ష్యం) ...** స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాయకుడు పెరియార్ 146వ జయంతి మహోత్సవం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ న్యూ సెమినార్ హాల్లో, డి.బి.ఎస్.ఏ %-% దళిత్ బహుజన్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్ అధ్యక్షతన ఘనంగా, చారిత్రాత్మకంగా జరిగింది.ఈ సభకు ప్రధాన వక్తగా విచ్చేసిన ప్రొఫెసర్ కంచ ఐలయ్య మాట్లాడుతూ పెరియార్ ఒక వ్యక్తి కాదు, ఒక పుంజుకున్న జ్వాల. ఆయన ఆలోచనలు కేవలం పుస్తకాలలో బంధించబడిన మాటలు కాదు, చరిత్రను కదిలించే శక్తి. కుల గోడలను కూల్చిన ధైర్య స్వరం, మూఢనమ్మకాలపై విసిరిన సవాలు అదే పెరియార్. ఈ జయంతి కేవలం జ్ఞాపకార్థం కాదు, ఇది ఒక ఆశయ సాధన సభ. పెరియార్ చూపిన దారి కుల నిర్మూలన, సమానత్వం, ఆత్మగౌరవం. ఇవే భావితర సమాజానికి మూలస్తంభాలు. ప్రతి విద్యార్థి, ప్రతి యువకుడు ఆయన బోధనలను గుండెల్లో దాచుకుని ఆచరణలో పెట్టాలి. అదే పెరియార్కు మనం అందించే నిజమైన గౌరవం, అదే మన అందరి బాధ్యత. ఆయన కలలు కని చూపిన సమానత్వ సమాజాన్ని నిర్మించే తరం మనవే కావాలి. ఆయన స్ఫూర్తి ఎప్పటికీ మనకబారదు, మన రక్తంలో ప్రవహిస్తూ, మన అడుగులను ముందుకు నడిపిస్తూనే ఉంటుంది అని ,పెరియార్ స్ఫూర్తిని కొనసాగించాలి అని పేర్కొన్నారు.డి.బి.ఎస్.ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. నలిగంటి శరత్ చమార్ మాట్లాడుతూ పెరియార్ చూపిన బాటే మనకు నిజమైన మార్గం. యువతే భవిష్యత్తు. ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం అనే మూడు మూలస్తంభాలు మన సమాజాన్ని నిర్మించనున్నాయి. ఈ జయంతి మహోత్సవం కేవలం ఒక జ్ఞాపకం కాదు, ఇది ఒక నిరంతర ఉద్యమం. పెరియార్ స్ఫూర్తి మన గుండెల్లో వెలుగుతూనే, మన అడుగులు ముందుకు నడిపిస్తూనే ఉంటుంది అని తెలిపారు.ఈ సభలో మేధావులు, ప్రొఫెసర్లు, కవులు, రచయితలు, వాగ్గేయకారులు, సామాజిక ఉద్యమకారులు పాల్గొని తమ విలువైన ఆలోచనలు పంచుకున్నారు. ముఖ్యంగా ప్రో. కంచ ఐలయ్య, పాశం యాదగిరి, డా. అంజయ్య, ప్రో. ఇందిరా, డా.నలిగంటి శరత్ చమార్ , డి.హరి కృష్ణ, రామంచ భరత్, సురేష్ మహాజన, కరుణాకర్ బహుజన్ లు ప్రసంగించి, పెరియార్ ఆశయాలను మరింత బలంగా విశ్వవ్యాప్తం చేయాలనే దిశగా మార్గదర్శక ప్రసంగాలు చేశారు. ఈ మహోత్సవం విద్యార్థుల్లో విశేష ఉత్సాహాన్ని రగిలించి, పెరియార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే సంకల్పంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో డి.బి.ఎస్.ఏ , భీమ్ డ్రమ్ నాయకులు జంగిలి దర్శన్,కసార్ల మధుసూదన్, రజినీకాంత్, వెంకట్, సైదులు, దయాకర్, సందీప్, రాజు, అజయ్, అరవింద్, ప్రదీప్ మరియు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ,వివిధ సామాజిక ఉద్యమ కారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను నిబంధనల మేరకు త్వరితంగా పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ సెప్టెంబర్ 18 ( సాక్ష్యం న్యూస్ ) :** ఇందిరమ్మ మోడల్ హౌస్ ను నిబంధనల మేరకు నాణ్యతతో త్వరితంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం వరంగల్ జిల్లా దుగ్గొండి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు, సెట్ బ్యాక్ ఎంత పెట్టారు, ఉపయోగించే మెటీరియల్, క్యూరింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని ఎనిమిది మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మాడల్ హౌస్ పురోగ దశలో ఉన్నాయని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

**కార్యాలయాలను తనిఖీచేసిన కలెక్టర్ :**
దుగ్గొండి మండలంలోని తహసిల్, ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు. ఉద్యోగుల హాజరు బయోమెట్రిక్ ప్రకారం తప్పకుండా జరగాలన్నారు. బయోమెట్రిక్ హాజరు ప్రకారం విధులకు ఆలస్యంగా హాజరైన డిప్యూటీ తహసీల్దార్, ఆపరేటర్లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని తహసిల్దారును ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన ఆర్జీల పరిష్కరణ పురోగతిపై సమీక్షించి, రెవెన్యూ సదస్సులో స్వీకరించిన ఆర్జీలను రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న రైతులతో కలెక్టర్ నేరుగా సంభాషించి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి గణపతి, తహసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో అరుంధతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పత్తిని అమ్మటానికి పరిమితులు విధించటం అన్యాయం

– ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్




**వవరంగల్ సెప్టెంబర్ 18( సాక్ష్యం న్యూస్ ) :** రైతులు ఆరుగాలం కష్టించి పత్తిని పండిస్తే అమ్మే సందర్భంలో సాధ్యం కానీ కండిషన్లు పెట్టి పరిమితులు విధించడం అన్యాయమని రైతు పత్తిని భేషరత్తుగా మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లేపు ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్, వల్లెపు ఉపేందర్ రెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూరియా పై సబ్సిడీ ఎత్తివేసే కుట్రలో భాగంగానే యూరియా కొరత సృష్టించి రైతులకు తీరని నష్టాన్ని చేకూరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ముందస్తు వ్యవసాయ ప్రణాళిక వేయకుండా యూరియా నిల్వలు చేపట్టకుండా రైతుల నష్టానికి కారణం అయిందన్నారు. మరోవైపు రైతులు అష్ట కష్టాలు పడి పత్తి పంట పండిస్తే పంట చేతికి వచ్చి అమ్ముకునే దశలో సిసిఐ మరియు ప్రభుత్వం కలిసి ఫార్మర్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్ అనేక ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందన్నారు. అసలే ప్రకృతి వైపరీత్యాలు యూరియా కొరతలతో దిగుబడి తగ్గి రైతులు అప్పుల ఆందోళనలో ఉంటే ఇలాంటి ఆంక్షలతో పాటు కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతి పై 11% సుంకాలను ఎత్తివేసి విదేశీ పెట్టుబడిదారులకు ఊడిగం చేయడం దేశీయ రైతులను దివాలా తీయించి వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే కుట్రలకు పాల్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 22 లక్షల మంది కౌలు రైతులను గుర్తిస్తామని ప్రభుత్వ పథకాలు వర్తింప చేస్తామని హామీ ఇచ్చి నేటికీ పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా తక్షణమే కౌలు రైతులను గుర్తించి ఆదుకునే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఆందోళన చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి రాష్ట్ర నాయకులు వి తుకారా నాయక్ ఎండి ఇస్మాయిల్ నాగెల్లి కొమురయ్య సింగతి మల్లికార్జున్ వక్కల కిషన్ మారయ్య అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ల పదోన్నతులలో పారదర్శకత పాటించాలి

ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ రిపోర్టుని బహిర్గత పరచాలి: ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్




**సికింద్రాబాద్, సెప్టెంబర్ 18 (సాక్ష్యం)....** ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల పదోన్నతులలో పారదర్శకత పాటించాలని, అదేవిధంగా గతంలో జరిగిన అక్రమాలపై వేసినటువంటి ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ రిపోర్టుని బహిర్గత పరచాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు లెనిన్, కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (యూజీసీ) నిబంధనల ప్రకారం సి ఏ ఎస్( కెరియర్ అడ్వాన్స్మెంట్ స్కీం ) ద్వారా ఆయా యూనివర్సిటీలు ప్రొఫెసర్ల పదోన్నతులు చేపట్టుకోవచ్చన్నారు. ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ కుమార్ మొలగారం వైస్ ఛాన్సలర్ గా నియామకమైన తర్వాత మొట్టమొదటిసారిగా ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ల పదోన్నతుల ప్రక్రియ చేపట్టారు. ఈనెల సెప్టెంబర్ 16 నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్ నుండి అసోసియేట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ నుండి ప్రొఫెసర్ అదేవిధంగా ప్రొఫెసర్ నుండి సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతులకు ఇంటర్వ్యూలు ప్రక్రియ కొనసాగుతున్నాయి. కావున వీటన్నిటిని పరిగణలోకి తీసుకొని గతంలో జరిగిన విధంగా అక్రమాలు జరగకుండా ఎవరైతే నాణ్యమైన పరిశోధనలు చేసి అర్హత ఉంటుందో అట్లాంటి వారికి ఎట్లాంటి పక్షపాత ధోరణి లేకుండా పదోన్నతులు కల్పించాలని వారు అన్నారు. గతంలో జరిగిన మాదిరిగా పదోన్నతులు అక్రమాలు జరిగితే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత విద్యను ప్రక్షాళన చేస్తామని ఆనాడు హామీ ఇచ్చారు కానీ ఉస్మానియా యూనివర్సిటీలో గత వీసి హాయంలో ప్రొఫెసర్ల పదోన్నతులలో జరిగిన అక్రమాలపై నిగ్గు తెల్చడానికి వేసినటువంటి ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ రిపోర్టుని అధికారంలోకి వచ్చి సుమారుగా రెండు సంవత్సరాలు కావస్తున్న రిపోర్టుని బహిర్గత రాచకపోవడం శోచనీయం అని వారి అన్నారు. కావున వెంటనే కమిటీ రిపోర్టుని బహిర్గత పరచాలని, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని లేకపోతే యూనివర్సిటీకి వివిధ పరిశోధన సంస్థల నుంచి వచ్చే రీసెర్చ్ గ్రాంట్స్ కోల్పోయే ప్రమాదం ఉంటుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మీడియా సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అశ్వన్, రమేష్,సుమన్, హరీష్ లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై సర్కారు ధ్వంద వైఖరి

– కమిటీలు, కొత్త పాలసీల పేరుతో కాలయాపన – తక్షణం పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు – టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



**ఎల్బీ నగర్, (సాక్ష్యం) సెప్టెంబర్ 18:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని, కమిటీలు, కొత్త పాలసీల పేరుతో ఊరిస్తూ కాలయాపన చేస్తుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య విమర్శించారు. తమ ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉంటుందని పదే పదే చెప్పడమే తప్ప,అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరగా ఏం చేశారో, ఎక్కడ అండగా ఉన్నారో పాలకులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం ఎల్బీనగర్ లో ఇటీవల ఎన్నికైన పలువురు డబ్ల్యూజేఎఫ్ కమిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన జర్నలిస్టులకు వైద్యం అందిస్తున్నారా? ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి జర్నలిస్టులకు సహాయం అందుతుందా? జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డున పడుతున్నా పట్టించుకుంటున్నారా? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా... ఇంత వరకు కొత్త అక్రిడిటేషన్ కార్డులిచ్చారా? చిన్న, మధ్య తరహా పత్రికలను ఏంప్యానల్ చేశారా జర్నలిస్టులకు అవార్డులు కాదు కదా, కనీసం సమయానికి ఆర్థికంగా ఆదుకుంటున్నారా? అని ప్రశ్నించారు. జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నా,అక్రమ కేసులు బనాయిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, జర్నలిస్టులపై దాడులు చేసిన ప్రజాప్రతినిధులను రక్షిస్తున్న పోలీసులు తిరిగి జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని, దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని అన్నారు. చిన్న పత్రికలు ఏంప్యానల్ మెంట్ కోసం కేసీఆర్ ప్రభుత్వం కాలం నుంచి వేచి చూస్తున్నాయని, కనీసం ఈ ప్రభుత్వ అయినా ఎంప్యానెల్ చేయడంలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత కేసీఆర్ ప్రభుత్వ పాలన విధానాలనే అనుసరిస్తుందని, అందులో ఎలాంటి మార్పు లేదని విమర్శించారు. కేసిఆర్ ప్రభుత్వంలో అక్రెడిటేషన్ కార్డుల జారీలో భారీగా అవకతవకలు జరిగాయని, వాటిని సరి చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రెండేండ్లు కూడా సరిపోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడంలో కేసీఆర్ సర్కారును మరిపిస్తున్నారని, అంతేకాకుండా ప్రభుత్వ అధికారుల అవినీతిని వెలికితీస్తున్న జర్నలిస్టులను టార్గెట్ చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పదేపదే అనడం తప్ప, చేసింది శూన్యమని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, అక్రెడిటేషన్ల జారీకి ప్రభుత్వం కొత్త పాలసీతో జీవో తీసుకురాబోతుందని, కొత్త జీవో ద్వారా అక్రెడిటేషన్ కార్డులను భారీగా తగ్గించబోతున్నట్లు తెలుస్తుందని, అదే జరిగితే వెంటనే రాష్ట్రవ్యాపిత ఆందోళన తప్పదని మామిడి సోమయ్య హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కమిటీ ప్రతిపాదిత సభ్యుడు సానెం శ్రీనివాస్ గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు రషీద్, అడ్వయిజర్ కిరణ్ తదితరులతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## నాచారం పోలీస్‌స్టేషన్ నూతన
# ఇన్స్ పెక్టర్‌గా కొత్తపల్లి ధనుంజయ గౌడ్



**ఉప్పల్,సెప్టెంబర్ 18 (సాక్ష్యం).** నాచారం పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ పెక్టర్ కొత్తపల్లి ధనుంజయ గౌడ్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. 2002 బ్యాచ్ కు చెందిన ధనుంజయ గౌడ్ నల్లగొండ జిల్లా నారాయణపేట్ గ్రామానికి చెందినవారు. గతంలో ధనుంజయ గౌడ్ ఉమ్మడి నల్గొండ జిల్లాలో పనిచేశారు. అదేవిధంగా నగరంలో ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేశారు. రాచకొండ కమిషనరేట్ డిడి (సీసీఆర్ బీ) నుంచి బదిలీపై నాచారం పోలీస్ స్టేషన్ కు ఎస్హెచ్ఓ గా వచ్చారు. ఇక్కడ ఇన్స్ పెక్టర్ గా పనిచేసిన రుద్వీర్ కుమార్ కుషాయిగూడ ట్రాఫిక్ 2 ఇన్స్ పెక్టర్ గా బదిలీపై వెళ్లారు.

# వైభవ్వేత్తంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

– చదువులు నేర్పిన గురువులకు సన్మానం వేడుకలు







**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వజూనియర్. కళాశాల ఇంటర్1973.75 బ్యాచ్ మరియు ఎస్ఎస్సి197273 బ్యాచ్ విద్యార్థులు పట్నం హైవే రెస్టారెంట్లోహౌ పూర్వ విద్యార్థులఆత్మీయ సమ్మేళన కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో చదువులు నేర్పిన గురువులు గురునాథ్ రెడ్డి. వేమారెడ్డి ప్రభాకర్. వేణు గోపాల్. లక్ష్మయ్య. రామచంద్ర రెడ్డి. ప్రతాప్ రెడ్డి. రామచంద్రయ్య. ప్రభుత్వ జూనియర్ కళాశాల సుమలత. ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్ లు హాజరైనారు. ముందుగా జ్యోతి ప్రజల్లో కార్యక్రమంహౌమల్లప్ప వీరమణి. లలితి. అరుణ. ఉమారాణి. ప్రమీల. తదితర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. నిర్వహించి అనంతరం గురువులను శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు గురువులు మాట్లాడుతూ. విద్యతోనే విలువలు పెరుగుతాయని చదువులు నేర్పిన గురువులను గుర్తించి పూర్వ సమ్మేళనం కార్యక్రమం ద్వారా గురువారం సన్మానించడం అభినంద నీయమన్నారు. విద్యార్థులు ఎక్కడ ఉన్నా ఆరోగ్యంగా ఉండాలనిహౌ ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినవారుహౌకటకంరమేష్.హౌక్క ప్రభు. అర్జున్ రావు. పురం సుధాకర్. రామ్ రెడ్డి. నారాయణరెడ్డి. వీరేందర్.హౌ మనోహర్ శర్మ. అశోక్. బుచ్చి రాములు. వీర్ శెట్టి. విట్టల్ రెడ్డి.

# జాప్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు చేయాలి

– ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా పాఠశాలల తనిఖీ
– రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి – జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య





**కొండాపూర్ (సాక్ష్యం)** విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వ చర్యలు , ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని , రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటించాలనిజిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య అన్నారు.గురువారం మండల కేంద్రమైన కొండాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల పర్యవేక్షిస్తూ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన నిత్యవసర సరుకులు, తాజా కూరగాయలను వినియోగించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు.అనంతరం మండలకేంద్రంలోని పిహెచ్ సి ఆరోగ్య కేద్రాన్ని ,ఇందిరమ్మ గృహ నిర్మాణాలను ఆకస్మికంగా సందర్శించారు . ఈ సందర్భముగా పి హెచ్ సీ ను కలెక్టర్ తనిఖీ చేసి, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనరల్ వార్డ్ ను పరిశీలించారు. ఆస్పత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. వర్షాలు పడుతున్నందున సిజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాలలో జ్వర సర్వే లాంటి కార్యక్రమాలు నిర్వహించడం రీజనల్ వ్యాధులు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కలిగించడం, మురుగునీరు గ్రామాల్లో నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కలెక్టర్ ఆదేశించారు. ఆస్పత్రికి అవసరమైన రిక్వైర్మెంట్ లు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. పి హెచ్ సి కాంపౌండ్ వాల్ కు సంబంధించిన వివరాలు అడిగితెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు బిల్లుల చెల్లింపు లో జప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తూ నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు . గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు చేయడం జరిగింది , అందులో ఎన్ని నిర్మాణాలలో ఉన్నాయో, ఎన్ని స్లాబ్ లెవల్ లో ఉన్నాయి , ఎన్ని బేస్మెంట్ లెవల్ ఉన్నాయ అని ఎంపీడీఓ ని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్ వరకు పూర్తి అయిన వారికి లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని తెలుసుకున్నారు. ఇంకా ఫోటో కాప్చర్ చేయనవి ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే చేయాలని హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు. గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి , అవి ఏ ఏ దశల్లో వున్నాయి అని పరిశీలించారు. ఈ కార్యక్రంమలో మండల పరిషత్ అధికారి, వేణు గోపాల్, తహసిల్దార్ అశోక్,, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మాధవరెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఐసీసీ నెం.1 బౌలర్‌గా నిలిచిన వరుణ్ చక్రవర్తి

భారత ఏస్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తానం ఆసక్తికరంగా సాగింది. నాలుగేళ్ల కిందట యూఏఈలో జరిగిన టీ20 ప్రపంచకప్ 2021 మ్యాచ్ లో పాకిస్థాన్ చేతిలో ఘోర ప్రదర్శన చేసి జట్టు నుంచి ఉద్వాసనకు గురైన వరుణ్.. ఆ తర్వాత మూడేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ కు ఆడలేకపోయాడు. అయితే గత ఏడాది నవంబర్ నుంచి అంతర్జాతీయ టీ20ల్లోకి రీ ఎంట్రీ ఇచ్చి సత్తా చాటుతున్నాడు. కేవలం పది నెలల్లోనే ఈ ఫార్మాట్లో నెం.1 స్తానాన్ని దక్కించుకున్నాడు. తాజా ఐసీసీ టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్ లో తను నెంబర్ వన్ పొజిషన్ కు చేరుకున్నాడు. దీంతో ఈ ఘనత సాధించి మూడో భారత బౌలర్ గా రికార్డులకెక్కాడు. గతంలో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ మాత్రమే ఈ శిఖర స్తానాన్ని చేరుకుని, చరిత్ర సృష్టించారు. తాజాగా ఆ జాబితాలోకి వరుణ్ చేరుకోవడం పట్ల భారత అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.నిజానికి 2021 ప్రపంచకప్ లో తొలిసారి పాక్ చేతిలో ఇండియా ఓడిపోయింది. ఆ మ్యాచ్ లో ఏకంగా పది వికెట్ల తేడాతో ఇండియా పరాజయం పాలై, ఆ తర్వాత ఏకంగా టోర్నీ నుంచే లీగ్ దశలో నిష్క్రమించింది. ఇక ఈ మ్యాచ్ లో బౌలింగ్ చేసిన వరుణ్ పై చాలా విమర్శలు వచ్చాయి. మిస్టరీ స్పిన్నర్ గా బరిలోకి దిగిన వరుణ్ ను పాక్ ప్లేయర్లు అలవోకగా ఎదుర్కొన్నారు. దీంతో తన కంటే తమ గల్లీ బౌలర్లు బాగా బౌలింగ్ చేస్తారని, తను మిస్టరీ స్పిన్నర్ అనడం జోక్ గా ఉందని పలువురు పాక్ మాజీ లు వేళాకోళం చేశారు. అయితే అప్పటి అవమానం నుంచి బౌన్స్ బ్యాక్ అయిన వరుణ్.. సైలెంట్ గా సత్తా చాటాడు. గతేడాది నవంబర్ లో సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్ లో వరుణ్ ఆకట్టుకున్నాడు. అద్భుతమైన ఆటతీరుతో ఆ సిరీస్ లో మెరిశాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్ తో జరిగిన టీ20ల్లోనూ సత్తా చాటాడు. ఫైవ్ వికెట్ హాల్ ప్రదర్శన తోనూ తన సత్తా చాటాడు. ఆ తర్వాత ఏకంగా వన్డే జట్టులోకి వచ్చి, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సాధించిన భారత జట్టులో సభ్యునిగా కీలకంగా మారాడు. ఈ క్రమంలో టీ20, వన్డే జట్టులో తన స్తానాన్ని పదిలం చేసుకున్నాడు. తాజాగా యూఏఈలోనే జరుగుతున్న ఆసియా కప్ లో తొలి రెండు మ్యాచ్ ల్లో రెండు వికెట్లు తీసి, నెం.1 బౌలర్ హోదాను దక్కించుకున్నాడు. నాడు యూఏఈలో హ్యుమిలేషన్ కు గురైన వరుణ్.. తాజాగా అదే గడ్డపై అటు చాంపియన్స్ ట్రోఫీ, ఇటు నెం.1 బౌలర్ కిరీటాలను ధరించాడు. రాబోయే రోజుల్లో టీమిండియా ఆడే మూడు ఫార్మాట్లలోనూ తను సభ్యునిగా కావాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు.







# గ్రూప్-బీలో సూపర్-4కు చేరేదెవరో?

ఆసియా కప్ 2025లో లీగ్ దశ ముగింపుకు చేరుకోవడంతో గ్రూప్-బీలోని మూడు జట్ల మధ్య సూపర్-4 క్వాలిఫికేషన్ కోసం తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే గ్రూప్-ఏ నుంచి భారత్, పాకిస్థాన్ ఇప్పటికే తమ స్థానాలను పదిలం చేసుకున్నాయి. గ్రూప్-బీలో మాత్రం సూపర్-4 క్వాలిఫికేషన్ జట్ల గురించి ఇంకా స్పష్టత రాలేదు. బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య జరుగుతున్న ఈ రేసులో ప్రతి బంతి, ప్రతి పరుగు ఎంతో కీలకమైనది. నేడు శ్రీలంక, అఫ్గానిస్తాన్ మధ్య జరుగనున్న మ్యాచ్‌తో గ్రూప్-బీలో అర్హత సాధించే జట్ల భవితవ్యం నిర్ణయం కానుంది. గ్రూప్-బీలో మూడు జట్లలో ఒక్కొక్కరికి వారి అర్హత అవకాశాలు వేర్వేరుగా ఉన్నాయి. బంగ్లాదేశ్ తమ అన్ని లీగ్ మ్యాచ్‌లను పూర్తి చేసింది. ఇప్పుడు వారి భవితవ్యం శ్రీలంక, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య నేడు జరగబోయే మ్యాచ్ ఫలితంపై ఆధారపడి ఉంది. బంగ్లాదేశ్ తన లీగ్ మ్యాచ్‌లన్నీ పూర్తి చేసుకుని తమ భవితవ్యం కోసం ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడుతోంది. శ్రీలంక గనుక అఫ్గానిస్తాన్‌ను ఓడిస్తే బంగ్లాదేశ్ సూపర్-4లోకి వెళ్తుంది. కానీ అఫ్గానిస్తాన్ గెలిస్తే బంగ్లాదేశ్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. అందుకే బంగ్లాదేశ్ అభిమానులు శ్రీలంక విజయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. అఫ్గానిస్తాన్ గనుక శ్రీలంకను 70 లేదా అంతకంటే ఎక్కువ పరుగుల తేడాతో ఓడిస్తే, బంగ్లాదేశ్ నెట్ రన్ రేట్ శ్రీలంక కంటే మెరుగ్గా ఉంటుంది. ఈ పరిస్థితిలో బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్ రెండూ క్వాలిఫై అవుతాయి. అఫ్గానిస్తాన్ క్వాలిఫికేషన్ సమీకరణం చాలా సులభంగా ఉంది. కానీ వారికి ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. అఫ్గానిస్తాన్ శ్రీలంకను ఏ తేడాతో ఓడించినా, వారి నెట్ రన్ రేట్ బంగ్లాదేశ్ కంటే మెరుగ్గా ఉన్నందున శ్రీలంకతో కలిసి సూపర్-4లో అడుగుపెడుతుంది 70 లేదా అంతకంటే ఎక్కువ పరుగుల తేడాతో గెలిచినా, లేదా లక్ష్యాన్ని 50 లేదా అంతకంటే ఎక్కువ బంతులు మిగిలి ఉండగానే ఛేదించినా, అఫ్గానిస్తాన్ బంగ్లాదేశ్‌తో కలిసి అర్హత సాధిస్తుంది. ఈ టోర్నీలో శ్రీలంక ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. వారి క్వాలిఫికేషన్ అవకాశాలు మెరుగ్గా ఉన్నప్పటికీ, వారు జాగ్రత్తగా ఉండాలి. శ్రీలంక అఫ్గానిస్తాన్‌ను ఏ తేడాతో ఓడించినా, వారు గ్రూప్ టాపర్‌గా నిలిచి బంగ్లాదేశ్‌తో కలిసి సూపర్-4కు వెళ్తారు. ఒకవేళ శ్రీలంక ఓడిపోయినా, ఓటమి తేడా 70 పరుగుల కంటే తక్కువగా ఉండాలి. అలా జరిగితే, బంగ్లాదేశ్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది, శ్రీలంక, అఫ్గానిస్తాన్ క్వాలిఫై అవుతాయి. అఫ్గానిస్తాన్ లక్ష్యాన్ని ఛేదిస్తున్నప్పుడు, శ్రీలంక వారు 12.2 ఓవర్లలోపు (అంటే 46 బంతులు మిగిలి ఉండగానే) లక్ష్యాన్ని పూర్తి చేయకుండా జాగ్రత్త పడాలి. అలా జరిగితే శ్రీలంక నెట్ రన్ రేట్ దెబ్బతిని క్వాలిఫికేషన్ కష్టం అవుతుంది.

# యూఏఈపై పాక్ ఘన విజయం

### గ్రూపు-ఏ నుంచి సూపర్-4కి చేరిన రెండో జట్టు

ఆసియా కప్ సూపర్-4లోకి పాకిస్తాన్ దూసుకెళ్లింది. బుధవారం ఆతిథ్య యూఏఈతో జరిగిన మ్యాచ్ లో 41 పరుగులతో ఘన విజయం సాధించింది. మ్యాచ్ ను బాయ్ కాట్ చేస్తామంటూ పలు హెచ్చరికల మధ్య కాస్త లేట్ గా ఈ మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాక్.. షరమాములుగానే బ్యాటింగ్ వైఫల్యం కనిపించింది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 146 పరుగులు చేసింది. వన్ డౌన్ బ్యాటర్ ఫఖార్ జమాన్ సూపర్బ్ ఫిఫ్టీ (36 బంతుల్లో 50, 2 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో జునైద్ సిద్దిఖీ నాలుగు వికెట్లతో పాక్ బ్యాటింగ్ ను వణికించాడు. అనంతరం ఛేజింగ్ లో 17.4 ఓవర్లలోనే 105 పరుగులకు యూఏఈ ఆలౌటైంది. వికెట్ కీపర్ బ్యాటర్ రాహుల్ చోప్రా (35) టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో షాహిన్ షా అఫ్రిదీ, హారీస్ రౌఫ్, అబ్రార్ అహ్మద్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఈ విజయంతో గ్రూపులో రెండేసి విజయాలతో భారత్ తోపాటు పాక్ కూడా సూపర్-4కు చేరుకుంది. ఒమన్ ఇప్పటికే నాకౌట్ అవగా, తాజాగా యూఏఈ కూడా ఇంటిముఖం పట్టింది. దీంతో గ్రూప్-ఏ నుంచి సూపర్-4కి చేరే జట్లు ఖరరవగా, గురువారం అఫ్గానిస్తాన్, శ్రీలంక జట్ల మధ్య జరిగే మ్యాచ్ తో గ్రూప్-బిలో సూపర్-4కు చేరే జట్లపై స్పష్టత వస్తుంది. బౌలింగ్ కు అనుకూలమైన పిచ్ పై టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ కు దిగిన పాక్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగలింది. టోర్నీలో వరుసగా మూడో మ్యాచ్ లోనూ ఓపెనర్ సయూమ్ అయూబ్ డకౌటయ్యాడు. మరో ఓపెనర్ షాహిబ్ జాదా ఫర్హాన్ (5) కూడా తర్వగా పెవిలియన్ కు చేరాడు. ఈ దశలో ఫఖార్, కెప్టెన్ సల్మాన్ ఆఘా (20) తో కలిసి ఇన్నింగ్స్ ను నిర్మించాడు. దూకుడుగా ఆడిన జమాన్.. 35 బంతుల్లోనే ఫిఫ్టీ చేశాడు. అయితే వీరిద్దరూ ఔటయ్యాక పాక్ ఇన్నింగ్స్ గతి తప్పింది. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి, కష్టాల్లో పడింది. చివర్లో మమ్మద్ హారీస్ (18), షాహిన్ అఫ్రిది (29 నాటౌట్) బ్యాట్ ఝుళిపించడంతో పాక్ సవాలు విసరగలిగే స్కోరును సాధించింది. మిగతా బౌలర్లలో సమర్జిత్ సింగ్ మూడు వికెట్లు తీశాడు. పాక్ పై ఇప్పటికే రెండు విజయాలు సాధించిన ఉత్సాహంలో ఉన్న యూఏఈ.. ఛేజింగ్ ను ఆత్మ విశ్వాసంతో ప్రారంభించింది. ఓపెనర్లు అలీషన్ షర్ఫు (12), కెప్టెన్ మహ్మద్ వసీమ్ (14) మంచి ఆరంభాన్నే ఇచ్చారు. అయితే వీరిద్దరూ ఔటయ్యాక, చోప్రాతోపాటు ధ్రువ్ పరాశర్ (20) కాస్త పోరాడారు. అయితే కీలక సమయాల్లో పాక్ బౌలర్లు వికెట్లు తీయడంతో టార్గెట్ కు చాలా దూరంలోనే యూఏఈ ఆగిపోయింది. దీంతో టోర్నీలో రెండో విజయంతో తర్వాత దశకు పాక్ అర్హత సాధించింది.



## పతకం లేకుండానే నిష్క్రమించిన అథ్లెట్లు

ప్రపంచ అథ్లెటిక్స్‌లో 2025 ఫైనల్స్‌లో భారత జావెలిన్ త్రోయర్స్ నీరజ్ చోప్రా, సచిన్ యాదవ్ నిరాశపర్చారు. గురువారం జరిగిన ఫైనల్‌లో అత్యుత్తమంగా ప్రదర్శన కనబర్చినప్పటికీ ఈ ఇద్దరూ పతకం లేకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించారు.



సచిన్ ఆశలు రేకెత్తించినా, 4వ స్థానంలో నిలిచి త్రుటిలో పతకం చేజార్చుకున్నాడు. మరోవైపు నీరజ్ 8వ స్థానానికి పరిమితం అయ్యాడు. ఇక పారిస్ ఒలింపిక్స్ గోల్డ్ మెడల్ విజేత పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ కూడా పతకం లేకుండానే టోర్నీని ముగించాడు. అతడు 10వ స్థానానికి పరిమితం అయ్యాడు.స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా ఈ పోటీలో సాధించిన బెస్ట్ త్రో 84.03 మీటర్లు. దీంతో అతడు 8 ప్లేస్‌కు పరిమితమై పతకం లేకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించాడు. అయితే 2021లో టోక్యో ఒలింపిక్స్ తర్వాత, నీరజ్ చోప్రా పతకం లేకుండా ఏ ఈవెంట్‌నూ ముగించలేదు. గత నాలుగేళ్లలో మెడల్ సాధించకుండా టోర్నీ నుంచి నీరజ్ నిష్క్రమించడం ఇదే తొలిసారి. అలాగే ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్ పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్ 10వ స్థానంలో నిలిచాడు.భారత మరో అథ్లెట్ సచిన్ యాదవ్ ఈ ప్రపంచ అథ్లెటిక్స్ పోటీలో నాలుగో స్థానంలో నిలిచి త్రుటిలో పతకం చేజార్చుకున్నాడు. 86.27 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ త్రో విసిరాడు.

## భారత్‌కు మా క్రికెట్‌ను కూల్చే శక్తి ఉంది

### పీసీబీ మాజీ ఛైర్మన్ రమీజ్ రాజా

ఆసియా కప్ 2025లో భాగంగా పాకిస్థాన్, భారత్ మధ్య జరిగిన మ్యాచ్ తర్వాత షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడంపై జరిగిన వివాదం అనంతరం మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని పీసీబీ చేసిన డిమాండ్ పాక్ క్రికెట్లో పెద్ద దుమారాన్నే రేపుతోంది. ఈ వివాదంపై పీసీబీ మాజీ ఛైర్మన్ రమీజ్ రాజా కూడా స్పందించి బీసీసీఐపై ఆరోపణలు చేశారు. అయితే ఆయనే గతంలో భారత్ గురించి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(%ూజదీ%) ఛైర్మన్ గా ఉన్న సమయంలో రమీజ్ రాజా భారత్‌ను ప్రశంసించారు. 2021లో రమీజ్ రాజా మాట్లాడుతూ.. "ఐసీసీ ఒక రాజకీయ సంస్థ. ఐసీసీ ఆదాయంలో 90 శాతం భారత్ నుంచే వస్తుంది. పీసీబీకి వచ్చే నిధుల్లో 50 శాతం ఐసీసీ నుంచే వస్తుంది. భారత్‌లోని వ్యాపార సంస్థలే పాకిస్థాన్ క్రికెట్‌ను నడుపుతున్నాయి. రేపు భారత ప్రధాని ఒక నిర్ణయం తీసుకుని పాకిస్థాన్‌కు ఎటువంటి నిధులు ఇవ్వకుండా ఆపేస్తే, ఈ క్రికెట్ బోర్డు కుప్పకూలిపోతుంది" అని రమీజ్ రాజా చెప్పారు అయితే ఇప్పుడు అదే రమీజ్ రాజా బీసీసీఐని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. భారత్-పాక్ మ్యాచ్ అనంతరం జరిగిన వివాదానికి పైక్రాఫ్ట్ కారణమని ఆరోపించారు. ఒకప్పుడు భారత క్రికెట్ శక్తిని పొగిడిన ఆయన ఇప్పుడు మాట మార్చడంపై నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలనే పీసీబీ డిమాండ్ ను ఐసీసీ పట్టించుకోలేదు. ఈ క్రమంలో పాకిస్థాన్ జట్టు యూఏఈతో మ్యాచ్ ఆడి, కష్టపడి గెలిచి సూపర్-4కు చేరింది. ఈ విజయంతో సెప్టెంబర్ 21 దుబాయ్‌లో మళ్లీ భారత్‌తో తలపడనుంది. ఓ వైపు మ్యాచ్‌లకు ముందు వివాదాలు.. మరోవైపు పాక్ జట్టు ఆటతీరుపై ప్రశ్నలు ఉన్నప్పటికీ.. ఈ మొత్తం డ్రామా చివరకు ఇరు జట్ల మధ్య మరో రసవత్తరమైన పోరుకు దారి తీసింది.





## ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్న శ్రేయాస్ అయ్యర్

**టీమిండియాలో తిరిగి స్థానం సంపాదించుకోవడానికి ప్రయత్నిస్తున్న బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్ ఫామ్ కోల్పోయి కష్టాలు పడుతున్నాడు. లక్నోలో ఆస్ట్రేలియా-ఎతో జరిగిన మొదటి అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో ఇండియా-ఎ కెప్టెన్ అయిన శ్రేయాస్ అయ్యర్ మళ్లీ జట్టును నిరాశపరిచాడు. ఆస్ట్రేలియా స్పిన్నర్ కోరీ రోచిచియోలీ బౌలింగ్‌లో కేవలం 13 బంతుల్లోనే 8 పరుగులు చేసి అవుటయ్యాడు. ఈ మ్యాచ్‌కు ముందు కూడా దులీప్ ట్రోఫీలో అతను పెద్దగా రాణించలేకపోయాడు.**

శ్రేయాస్ అయ్యర్ గత మూడు ఇన్నింగ్స్‌లలో పెద్దగా స్కోర్ చేయలేకపోయాడు. దులీప్ ట్రోఫీ 2025లో సెంట్రల్ జోన్‌పై వెస్ట్ జోన్ తరపున ఆడుతూ, మొదటి ఇన్నింగ్స్‌లో 25 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 12 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఈ నిరాశాజనకమైన ఫామ్ ఆస్ట్రేలియా-ఎతో మ్యాచ్‌లోనూ కొనసాగింది. ఇది అతని టీమిండియాలో స్థానంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. అయ్యర్ విఫలమైనప్పటికీ.. ఇండియా-ఎ జట్టులోని నలుగురు బ్యాట్స్‌మెన్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. వారు హాఫ్ సెంచరీ సాధించి జట్టుకు బలమైన పునాది వేశారు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ నారాయణ్ జగదీషన్ 113 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్సర్‌తో 64 పరుగులు చేశాడు. ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ 44 పరుగులు చేసి, జట్టుకు మంచి ఆరంభం ఇచ్చాడు. సాయి సుదర్శన్ 124 బంతుల్లో 10 ఫోర్ల సహాయంతో 73 పరుగులు సాధించాడు. దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురేల్ కూడా హాఫ్ సెంచరీలు పూర్తి చేసి క్రీజులో నిలిచారు. ఈ అద్భుతమైన ప్రదర్శనతో ఇండియా-ఎ జట్టు స్కోర్ 400 పరుగుల దగ్గరకు చేరుకుంది. మ్యాచ్ జరిగే సమయానికి, భారత్ 4 వికెట్ల నష్టానికి 383 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా-ఎ బ్యాట్స్‌మెన్లు ఆధిపత్యం కనబరిచారు. వారు 6 వికెట్ల నష్టానికి 532 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. వారి జట్టులోని ఇద్దరు బ్యాట్స్‌మెన్లు సెంచరీలు సాధించారు. అయినప్పటికీ, ఇండియా-ఎ బ్యాట్స్‌మెన్లు కూడా ధీటుగా బదులిచ్చారు.. కానీ శ్రేయాస్ అయ్యర్ ఫామ్ మాత్రం భారత జట్టుకు ఆందోళన కలిగించే విషయం.

# సాక్ష్యం

CINEMA

హైదరాబాద్
శుక్రవారం 19 సెప్టెంబర్ 2025




## కంప్లీట్ యాక్టర్, సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రెస్టీజియస్ మూవీ 'వృషభ' టీజర్ విడుదల

కంప్లీట్ యాక్టర్, సూపర్ స్టార్ మోహన్ లాల్ నటిస్తోన్న భారీ చిత్రం 'వృషభ'. ఇంకా రాగిణి ద్వివేది, సమర్జిత్ లంకేష్ ముఖ్య పాత్రల్లో నటించారు. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని శోభా కపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహి పరేఖ్ మెహతా ప్రెస్టీజియస్‌గా నిర్మించారు. రచయిత, దర్శకుడు నంద కిషోర్ తెరకెక్కిస్తున్న ఈ భారీ మూవీలో మోహన్ లాల్‌ను సరికొత్తగా చూపించబోతున్నారు.

'వృషభ' టీజర్‌లోని విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్, వీఎఫ్ఎక్స్ గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు. ఈ టీజర్‌తో మూవీ మీద ఒక్కసారిగా అంచనాలు పెంచేశారు. ఈ టీజర్‌లో ఆంటోనీ సామ్సన్ విజువల్స్, కె.ఎం. ప్రకాష్ ఎడిటింగ్, సామ్ సిఎస్ మ్యూజిక్, అకాడమీ అవార్డు గ్రహీత రసుల్ పూకుట్టి సౌండ్ డిజైనింగ్ అదిరిపోయింది. ఎస్ఆర్‌కే, జనార్దన్ మహర్, కార్తీక్ డైలాగ్స్, పీటర్ హెయిన్, స్టంట్ సిల్వా, నిఖిల్ కొరియోగ్రఫీ చేసిన అడ్రినలిన్–పంపింగ్ యాక్షన్ సీక్వెన్స్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. టీజర్ విడుదలైన సందర్భంగా..



నిర్మాత ఏక్తా కపూర్ మాట్లాడుతూ .. 'బాలాజీలో మేము ఎప్పుడూ పవర్‌ఫుల్ స్టోరీని చెప్పేందుకు ప్రయత్నిస్తుంటాం. 'వృషభ' మా అందరికీ ఎంతో నచ్చిన, ఇన్‌స్పైర్ చేసిన ప్రాజెక్ట్. ఇది మాకు కేవలం సినిమా కాదు. ఎమోషన్స్, రిలేషన్స్, రివేంజ్, స్వేచ్ఛ కోసం చేసే పోరాటం వంటి అంశాలతో తెరకెక్కించాం. ఈ మూవీతో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీర ియెన్స్ ఇచ్చేందుకు మేం ప్రయత్నిస్తున్నామ'ని అన్నారు.

దర్శకుడు నంద కిషోర్ మాట్లాడుతూ .. ''వృషభ' కేవలం ఓ సినిమా కాదు. మాకు ఇది ఓ మర్చిపోలేని ఎమోషన్. లెజెండరీ మోహన్ లాల్ తో కలిసి పనిచేయడం ఓ గౌరవంగా భావిస్తున్నాను. ఆయన ఉండే ప్రతి ఫ్రేమ్ ఎంతో రిచ్‌గా కనిపిస్తుంటుంది. కొడుకు పాత్రలో సమర్జిత్ అద్భుతంగా నటించారు. ముఖ్యంగా 'వృషభ' అనేది తండ్రీకొడుకుల చుట్టూ తిరిగే శక్తివంతమైన కథ. ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీర ియెన్స్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామ'ని అన్నారు.

మలయాళం, తెలుగు భాషలలో ఒకేసారి చిత్రీకరించబడిన ఈ చిత్రం హిందీ, కన్నడ భాషలలో కూడా విడుదల అవుతుంది.ఈ ఏడాది దీపావళి సందర్భంగా ఆడియెన్స్ ముందుకు రానుంది.

## 'టన్నెల్' మూవీ అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది

### నిర్మాత ఎ. రాజు నాయక్

యాక్షన్ థ్రిల్లర్ చిత్రాలతో అథర్వ మురళీ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ ఉంటారు. ప్రస్తుతం అథర్వ మురళీ, లావణ్య త్రిపాఠి జంటగా రవీంద్ర మాధవ తెరకెక్కించిన చిత్రం 'టన్నెల్'. ఈ మూవీని తెలుగులోbలచ్చు రామ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద ఎ. రాజు నాయక్ సెప్టెంబర్ 19న రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో నిర్మాత ఎ. రాజు నాయక్ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన చెప్పిన సంగతులివే..

**'టన్నెల్' మూవీని చూశారా?**

'టన్నెల్' మూవీని చెన్నైలో చూశాను. టీజర్, ట్రైలర్ వచ్చిన తరువాత ఈ మూవీ మీద ఇంట్రెస్ట్ ఏర్పడింది. కథ కొత్తగా ఉంది కదా? అని ఇలాంటి సినిమాను తెలుగు వారికి అందించాలని అనుకున్నాను. అందుకే చెన్నైకి వెళ్లి ప్రత్యేకంగా సినిమాను వీక్షించాను. నాకు చిత్రం విపరీతంగా నచ్చింది. అందుకే తెలుగులోకి తీసుకు వస్తున్నాను.

**'టన్నెల్'లో మీకు నచ్చిన పాయింట్స్ ఏంటి?**

'టన్నెల్' మూవీ కథ చాలా కొత్తగా ఉంటుంది. కథ అంతా కూడా ఒక్క రాత్రిలోనే జరుగుతుంది. పోలీసుల్ని హీరో ఎలా కాపాడతాడు? సైకోని ఎలా పట్టుకుంటాడు? టన్నెల్‌కి ఈ కథకు సంబంధం ఏంటి? అన్న పాయింట్లను ఆసక్తికరంగా మలిచాడు. సీటు ఎడ్జ్ థ్రిల్లర్‌గా 'టన్నెల్' ఉంటుంది.

**'టన్నెల్' టీజర్, ట్రైలర్‌కు తెలుగులో వచ్చిన స్పందనపై మీరు సంతృప్తిగా ఉన్నారా?**

'టన్నెల్' టీజర్‌కి, ట్రైలర్‌కి మంచి స్పందన వచ్చింది. తమిళంలో ఈ మూవీని అందరూ మెచ్చుకుంటున్నారు. తెలుగులోనూ ఈ చిత్రానికి మంచి స్పందన వస్తుందని ఆశిస్తున్నాను. ఇలాంటి డిఫరెంట్ కంటెంట్ ఉన్న మూవీని తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ సపోర్ట్ చేస్తూనే ఉంటారు.

**లచ్చురామ్ ప్రొడక్షన్స్ మీద రాబోతోన్న తదుపరి చిత్రాల గురించి చెప్పండి?**

నా బ్యానర్‌లో ఇది వరకు దమ్మున్నోడు, స్వేచ్ఛ అనే చిత్రాలు నిర్మించాను. త్వరలోనే 'శ్రీ గాంధారి' అనే మూవీతో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాను. ఇంకా కొన్ని చిత్రాలు లైన్‌లో ఉన్నాయి. ఇప్పుడు మా ఫోకస్ అంతా కూడా 'టన్నెల్' మీదే ఉంది. ఈ మూవీ రిలీజ్ అయి పెద్ద హిట్ అవుతుందనే నమ్మకంతో ఉన్నాను.

**'టన్నెల్' గురించి ఆడియెన్స్‌కి ఏం చెబుతారు?**

'టన్నెల్' మూవీ అందరినీ ఆకట్టుకుంటుంది. సినిమా చూసిన ఏ ఒక్కరినీ నిరాశ పర్చదు. యాక్షన్, లవ్, క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్ ఇలా అన్ని రకాల అంశాలతో అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా తెరకెక్కించారు. తెలుగు వారందరినీ 'టన్నెల్' మెప్పిస్తుందని నమ్మకంగా ఉన్నాను.



## కుటుంబ గొడవలతో మౌనంగా ఉన్నా

### దక్ష ప్రమోషన్‌లో వెల్లడించిన మంచు లక్ష్మి

ఇంట్లో ఎవరు హిట్ అందుకున్నా.. అది అందరి విజయంగా భావించి ఆనందిస్తానని నటి మంచు లక్ష్మి అన్నారు. తన తండ్రి మోహన్‌బాబుతో కలిసి ఆమె నటించిన యాక్షన్ చిత్రం 'దక్ష' 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రచారంలో ఆమె బిజీగా ఉన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమ కుటుంబంలో జరిగిన గొడవలపై మాట్లాడారు. మిరాయ్' విజయాన్ని నేను కూడా ఎంజాయ్ చేస్తున్నాను.



కుటుంబంలో ఎవరికి సక్సెస్ వచ్చినా మా అందరిదిగా భావించి ఆనందిస్తా. ఒకరి కష్టం వృథా కావాలని ఎప్పుడూ కోరుకోను. జీవిత పాఠాలు నేర్చుకోవాలి అనుకుంటాను.. కానీ, కష్టానికి ప్రతిఫలం రాకుండా ఉండాలని ఎప్పుడూ కోరుకోను. ఎందుకంటే ఈ రంగంలో ఎన్ని ఇబ్బందులు ఉంటాయో నాకు తెలుసు. ఒక ఆర్టిస్ట్‌గా వాళ్లకు సలహాలు ఇస్తాను. 'మిరాయ్' సక్సెస్‌ను ఎంజాయ్ చేయమని మొన్న కలిసినప్పుడు కూడా మనోజ్‌కు చెప్పానని అన్నారు. ఒక కుటుంబంలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు అందరూ నలిగిపోతారు. అలా జరగదు అని చెప్పడం అబద్ధం. కానీ, మేము ఉండేది అద్దాల మేడలో.. ఏం చెప్పినా తల, తోక కట్ చేసి వాళ్లకు నచ్చినట్లు– రాసుకునే రోజులివి. అలాంటప్పుడు సైలెంట్‌గా ఉండడమే ఉత్తమం అని నాకు అనిపించింది. అందుకే మౌనంగా ఉన్నాను. గతంలో ఏది ఒప్పు, ఏది తప్పు అని ఆలోచించేదాన్ని. ఇప్పుడు అలా ఆలోచించడం లేదు. దీని వల్ల నేను ఆనందంగా ఉంటానా, బాధపడతానా అని ఆలోచిస్తున్నాను. జీవితంలో ఏదైనా మనకు ఒక పాఠం నేర్పడానికే వస్తుంది. ఏది జరిగినా మౌనంగా ఆలోచిస్తే ప్రశాంతత లభిస్తుందని మంచు లక్ష్మి చెప్పారు.

## 'బ్యూటీ' చిత్రం ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది

### – హీరో అంకిత్ కొయ్య

ఏ మారుతి టీం ప్రొడక్ట్, వానరా సెల్యూలాయిడ్, జీ స్టూడియో బ్యానర్లపై అంకిత్ కొయ్య, నీలఖి, వీకే నరేష్, వాసుకి ప్రధాన పాత్రల్లో విజయ్ పాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ నిర్మించిన చిత్రం 'బ్యూటీ'. ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించగా.. జె.ఎస్.ఎస్. వర్ధన్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న విడుదల కాబోతోంది. ప్రమోషన్స్‌లో భాగంగా హీరో అంకిత్ కొయ్య మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే..

**'బ్యూటీ' కథలోకి ఎలా వచ్చారు? కథ విన్నాక ఏమనిపించింది?**

'బ్యూటీ' అనే టైటిల్‌ను, లోగోను అంతా కూడా మారుతి గారు డిజైన్ చేశారు. ఈ టైటిల్ పెట్టిన తరువాత, అంతా ఫిక్స్ అయిన తరువాతే నేను ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చాను. 'బ్యూటీ' కథ విన్న తరువాత నేను షాక్ అయ్యాను. నాకు కథ చాలా బాగా నచ్చింది. కాకపోతే ఆడియెన్స్ ఎలా రిసీవ్ చేసుకుంటారో అని భయపడ్డాను.

**'బ్యూటీ'లో మీ పాత్ర ఎలా ఉండబోతోంది?**

ఇంత వరకు నన్ను ఎప్పుడూ చూడనటువంటి పాత్రలో ఆడియెన్స్ చూస్తారు. అర్జున్ పాత్రలో నన్ను ఎలా రిసీవ్ చేసుకుంటారో అని మొదట్లో భయపడ్డాను. అయితే ఓ నటుడిగా పాత్రకు న్యాయం చేయాలన్నదే నేను మైండ్‌లో పెట్టుకున్నాను. పాత్రకు కావాల్సినట్టుగా నటించాను.

**'బ్యూటీ' చిత్రంలో అసలైన బ్యూటీ ఏంటి? ఎవరు?**

'బ్యూటీ' చిత్రానికి నరేష్ గారు హీరో. ఆయన పాత్ర నాకు చాలా ఇష్టం. కథ విన్నప్పుడే ఆ పాత్రకి ఎక్కువగా కనెక్ట్ అయ్యాను. ఓ మిడిల్ క్లాస్ ఫాదర్‌గా నరేష్ గారు నటించిన తీరుకు ఆడియెన్స్ కనెక్ట్ అవుతారు. ఈ మూవీకి ప్రధాన బలం కూడా ఆయనే. నరేష్ గారు, వాసుకి గారి గురించే ఆడియెన్స్ ఎక్కువగా మాట్లాడుకుంటారు.

**'బ్యూటీ'లో నీలఖి పాత్ర ఎలా ఉంటుంది? ఆమెతో వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ఎలా ఉంది?**

అలేఖ్య పాత్రలో నీలఖి అద్భుతంగా నటించారు. ఇంటిమేట్ సీన్లలో నటించేందుకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. నీలఖికి ఎక్కడ అసౌకర్యం కలుగుతుందో అని అనుకునే వాడ్ని. కానీ ఆమె మాత్రం పాత్రకు తగ్గట్టుగా నటించారు. ఆమె మాకు ఎంతో సహకరించారు.

**'బ్యూటీ' విషయంలో దర్శకుడు వర్ధన్‌తో జర్నీ ఎలా అనిపించింది?**

వర్ధన్‌తో నేను కథా చర్చల్లో కూడా పాల్గొన్నాను. ప్రతీ చిన్న విషయాన్ని డీటైలింగ్‌గా మాట్లాడుకునే వాళ్లం. డైరెక్టర్ కథను అద్భుతంగా హ్యాండిల్ చేశారు. ప్రతీ పాత్రకు ఓ జస్టిఫికేషన్ ఇచ్చారు.

**'బ్యూటీ' కోసం నిర్మాత విజయ్ పాల్ రెడ్డి ఎక్కువ బడ్జెట్ పెట్టినట్టుగా కనిపిస్తోంది?**

'బ్యూటీ' విషయంలో నిర్మాత విజయ్ పాల్ రెడ్డి గారు ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. మాకు ఏం కావాలన్నా వెంటనే ఏర్పాటు చేసేవారు. ప్రొడక్ట్ బాగా రావాలనే ఎప్పుడూ పరితపించేవారు. ఇక మాకు అండగా మారుతి గారు, జీ స్టూడియో నిలబడింది. వారందరి సహకారంతోనే 'బ్యూటీ' ఇంత గొప్పగా వచ్చింది.

**'బ్యూటీ' పాటలు బాగా ట్రెండ్ అవుతున్నాయి. మ్యూజిక్ గురించి చెప్పండి?**

'బ్యూటీ' పాటలు అద్భుతంగా వచ్చాయి. 'కన్నమ్మ' పాట అయితే ఇప్పటికీ ట్రెండ్ అవుతోంది. విజయ్ బుల్గానిన్ మాకు మంచి పాటలు ఇచ్చారు. సినిమాలో ఆర్ఆర్ చూస్తే మా సినిమాను మరోస్థాయికి తీసుకు వెళ్లినట్టుగా అనిపిస్తుంది. ఎమోషనల్ సీన్స్‌కు అద్భుతమైన ఆర్ఆర్ ఇచ్చారు.

**'బ్యూటీ' నుంచి ఆడియెన్స్ ఏం ఆశించొచ్చు?**

'బ్యూటీ' ప్రతీ ఇంట్లో, ప్రతీ వీధిలో జరిగే కథ. అందరికీ తెలిసిన కథే. అయినా సరే అందరూ తెలుసుకోవాల్సిన కథ. ప్రతీ ఒక్కరూ ప్రస్తుతం ఎంత జాగ్రత్తగా ఉండాలో తెలియపర్చే కథ ఇది. మిడిల్ క్లాస్ ఫాదర్ ఎమోషన్స్‌ను అద్భుతంగా చూపించాం. ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అయ్యేలా 'బ్యూటీ' చిత్రం ఉంటుంది.



## 'సంగీత్' చిత్రం నుండి ప్రముఖ యూట్యూబర్ నిఖిల్ విజయేంద్ర సింహా పుట్టినరోజు గ్లింప్స్ విడుదల

ప్రముఖ యూట్యూబర్ నిఖిల్ విజయేంద్ర సింహా పుట్టినరోజు సందర్భంగా 'సంగీత్' చిత్రం నుండి నేడు నిర్మాతలు ఓ ప్రత్యేక గ్లింప్స్ ను విడుదల చేశారు. 45 సెకన్ల నిడివి ఉన్న ఈ గ్లింప్స్, ఆద్యంతం ఆకట్టుకునేలా ఉంది.



'సంగీత్' అనేది తెలుగు రొమాంటిక్ కామెడీ సినిమా. ఈ చిత్రానికి సాద్ ఖాన్ దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో ఆయన 'హంబుల్ పొలిటీషియన్ నోగ్రాజ్' అనే కల్ట్ పొలిటికల్ సెటైర్‌ను రూపొందించారు. లహరి ఫిల్మ్స్, ఆర్.బి. స్టూడియోస్ పతకాలపై నవీన్ మనోహరన్, చంద్రు మనోహరన్, స్రవంతి నవీన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సాద్ ఖాన్ తో పాటు సిద్ధాంత్ సుందర్ రచయితగా వ్యవహరిస్తుండగా, కళ్యాణ్ నాయక్ సంగీతం సమకూరుస్తున్నారు.

'సంగీత్' చిత్రం నుండి విడుదలైన పుట్టినరోజు గ్లింప్స్, నటుడిగా నిఖిల్ విజయేంద్ర సింహా యొక్క అనేక కోణాలను హైలైట్ చేస్తుంది. అలాగే, ప్రేక్షకులను 'సంగీత్' ప్రపంచంలోకి తీసుకొని వెళ్తుంది. వైవిధ్యమైన కథాంశం, అద్భుతమైన విజువల్స్ తో సినీ అభిమానులకు విశేషంగా ఆకట్టుకుంటున్న ఈ గ్లింప్స్.. సామాజిక మాధ్యమాల్లోనూ సంచలనం సృష్టిస్తోంది.

ఈ సినిమా షూటింగ్ తుది దశలో ఉంది. త్వరలో నిర్మాతలు విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు. 'సంగీత్' చిత్రం యువతతో పాటు, కుటుంబ ప్రేక్షకులను కూడా మెప్పించేలా ఉంటుందని నిర్మాతలు తెలిపారు.

## ఏఎన్నార్ 101 జయంతి స్పెషల్

### డక్టర్ చక్రవర్తి, ప్రేమాభిషేకం రీ-రిలీజ్

దివంగత అక్కినేని నాగేశ్వరరావు 101వ జయంతి సందర్భంగా అభిమానులకు ప్రత్యేక బహుమతి




సిద్ధమైంది. ఆయన నటించిన సూపర్‌హిట్ క్లాసిక్ చిత్రాలు డాక్టర్ చక్రవర్తి, ప్రేమాభిషేకం మళ్లీ పెద్ద తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సినిమాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఎంపిక చేసిన థియేటర్లలో అది కూడా ఉచిత టిక్కెట్లతో ప్రదర్శించనున్నారు. ఇది నిజంగా అభిమానుల్లో విశేష ఆనందాన్ని కలిగిస్తోంది. ఈ రెండు ప్రసిద్ధ చిత్రాలు సెప్టెంబర్ 20 నుంచి మళ్లీ రీ-రిలీజ్ అవుతున్నాయి. పెద్ద తెరపై ఏఎన్ఆర్ మాయాజాలాన్ని మళ్లీ ఆస్వాదించే అరుదైన అవకాశం ఇది. ఈ ప్రత్యేక ప్రదర్శనలకు టిక్కెట్లు– బుక్ మై షో లో ఉచిత రిజర్వేషన్ కోసం అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ఒంగోలు వంటి ప్రధాన నగరాల్లోని ప్రముఖ థియేటర్లలో ప్రదర్శనలు జరగనున్నాయి. వీటిలో వైజాగ్‌లో క్రాంతి థియేటర్, ఒంగోలులో స్వర్ణ ప్యాలెస్, విజయవాడలో కృష్ణ టాకీస్, అలాగే హైదరాబాద్‌లోని ఒక ప్రసిద్ధ థియేటర్ కూడా ఉన్నాయి. రాబోయే రోజుల్లో మరిన్ని కేంద్రాలను జోడించే అవకాశం ఉందని సమాచారం. ఏఎన్ఆర్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఆయన నటన, సిల్వర్ స్క్రీన్‌పై సృష్టించిన మాయాజాలాన్ని అభిమానులు మరోసారి ఆస్వాదించనున్నారు. అభిమానులు తమ తమ నగరాల్లోని థియేటర్లకు వెళ్లి, కుటుంబసభ్యులతో కలిసి ఈ క్లాసిక్ సినిమాలను చూసి ఆనందించాలని పిలుపునిచ్చారు.

## కిస్ మూవీ ట్రైలర్ విడుదల

తమిళ నటుడు కవిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'కిస్'. 'దాదా' సినిమాతో మంచి హిట్ అందుకున్న కవిన్.. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ప్రముఖ కొరియోగ్రాఫర్ సతీష్ కృష్ణన్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. రోమియో పిక్చర్స్ బ్యానర్‌పై రాహుల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా, సినిమా నుంచి తాజాగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇందులో కవిన్.. ప్రేమ, ముద్దు అంటే అస్సలు ఇష్టపడని యువకుడి పాత్రలో కనిపిస్తున్నారు. గతంలో జరిగిన సంఘటనల కారణంగా ప్రేమపై నెగిటివ్ భావాలు ఏర్పడిన అతడి జీవితంలోకి 'ప్రీతి' అనే అమ్మాయి ప్రవేశించిన తర్వాత ఎలాంటి మార్పులు జరిగాయి? అన్నదే ఈ సినిమా ప్రధాన కథాంశం.ఈ చిత్రం తెలుగు, తమిళంతో పాటు- హిందీ భాషల్లో కూడా విడుదల కానుంది.



## సెప్టెంబర్ సినిమాలకు కలసి వచ్చింది

### కిష్కింధపురి సక్సెస్ మీట్‌లో అనిల్ రావిపూడి

ఈ సెప్టెంబర్‌లో థియేటర్‌లు కళకళలాడుతున్నాయని అనిల్ రావిపూడి పేర్కొన్నారు. ఇది సక్సెస్‌ఫుల్ సెప్టెంబర్ అన్నారు. వరుస సినిమాలతో పండగ వాతావరణం నెలకొందని.. ఇదే కొనసాగాలని కోరుకుంటున్నానని అన్నారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కిష్కింధపురి' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. తాజాగా ఆడియన్స్‌కు ధన్యవాదాలు చెబుతూ టీమ్ హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ ఈవెంట్‌కు దర్శకుడు అనిల్ రావిపూడి, బాబీ, అనుదీప్, వశిష్ఠలతో పాటు– హీరో సాయి దుర్గా తేజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హారర్ సినిమాలు ఎలా ఉన్నా అందరూ ఆదరణ సొంతం చేసుకుంటాయని అందరూ అనుకుంటారు. కానీ, వాటిలో కంటెంట్ ఉంటేనే ప్రేక్షకులు ఆదరిస్తారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వాళ్ల నాన్న ఎంత పెద్ద నిర్మాతో అందరికీ తెలిసిందే. అయినా సాయి మాత్రం ఏ సినీ నేపథ్యం లేనట్లు– కష్టపడుతుంటాడు. అనిల్ రావిపూడి– చిరంజీవి కాంబినేషన్‌లో రానున్న సినిమాలో కొన్ని సన్నివేశాలు చూశాను. చాలా బాగున్నాయి. కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుంది. ఈ సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న నిర్మాత సాహు గారపాటి.. సంక్రాంతికి చిరంజీవి చిత్రంతో మరోసారి మంచి ఫలితాలు చూస్తారని బాబీ నమ్మకంగా చెప్పారు.తెలుగు సినిమాలకు థియేటర్‌లలో జనాలు రావడం లేదని ఈ మధ్య కామెంట్స్ వినిపించాయి. కానీ, సెప్టెంబర్‌ను మాత్రం ఆడియన్స్ సెలబ్రేట్ చేసుకున్నారు. సాయి దుర్గాతేజ్ అంటే నాకు చాలా ఇష్టం. ఒక బ్రదర్‌గా ఆయన ఎప్పుడూ నాకు తోడున్నారని సాయి శ్రీనివాస్ తెలిపారు.





Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756